ANDHRA JYOTI, Vijayawada. Regd. No H. 643

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 233 | విజయవాడ, ఫిబ్రవరి 24. 1968 శనివారం | వెల 12 పైసలు

121043

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, బో. బా. నెం. 334, విజయవాడ-2.

అతి ప్రాచీనమైన నాణెములు

జయపూర్, ఫిబ్రవరి 23— ఇక్కడికి 52 మైళ్ళ దూరంలో దొరికిన నాణెములు అతి ప్రాచీనమైనవని భావించబడుతున్నది. ఈ నాణెలపై అంకెలు, చిహ్నాలు వున్నాయి. ఈ నాణెములకు మధ్యలో రంధ్రాలు వున్నాయి. ఇవి ఎప్పటివో ఇంకా నిర్ధారణ జరగలేదు. ఇంత ప్రాచీనమైన నాణెములు ఇండియాలో ఇంతవరకు దొరకలేదని రాజస్థాన్ పురావస్తుశాఖ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రకాశ్ అన్నారు.

ఆర్థిక రంగంలో ఆశాజనకమైన కొత్త ధోరణులు

1967-68 వార్షిక నివేదికను పార్లమెంట్‌కు సమర్పిస్తూ శ్రీ మురార్జీ దేశాయ్ వివరణ

వచ్చే ఏడాదిలో కూడా వ్యవసాయాభివృద్ధి
కృషికి అధిక ప్రాధాన్యమివ్వాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు పార్లమెంట్‌కు 1967-68వ సంవత్సరపు ఆర్థిక నివేదికను సమర్పిస్తూ, రాబోవు ఏడాదిలో ఇప్పటి ధరల ధోరణులను పరిరక్షించడానికి ద్వితీయ శ్రేణి రంగాల ఆదాయాలలో పెరుగుదలపై ఆంక్షలను కొనసాగించడం అవసరమని సూచించారు.

పోయిన ఏడాదిలో ఆర్థిక వ్యవస్థలో కలిగిన మార్పులను పేర్కొంటూ, కష్టతరమైన పరిస్థితి క్రమంగా మెరుగుపడిందని నివేదిక తెల్పుతున్నది.

ఆర్థిక రంగంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆశావహమైన ధోరణులు పరిరక్షించి, దాన్ని పెట్టుబడి వ్యయాలను మున్ముందు చేసేందుకు విభిన్న రంగాలలో ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అధికోత్పత్తి సాధించే కృషిని నిరంతరాయంగా కొనసాగించడం అవశ్యకమని ఈ నివేదిక సూచిస్తున్నది.

ఈ పరిస్థితి దృష్ట్యా వ్యవసాయపు పైపైనులకు ముఖ్యంగా కూడా అధికప్రాధాన్యం, మిన్నూ పారిశ్రామికపు పెట్టుబడులను పరిమితంగా మాత్రమే పెంచుకోవాలని నివేదిక హెచ్చరిస్తున్నది.

అయితే అభివృద్ధిపథంలో పురోగమించడంలో ఎదుర్కొంటున్న అవరోధాలను తొలగించి ఎగుమతులు పెంచుకునే కృషి, ఇతర రంగాలలో ఆధునికీకరణ చేపట్టడం అవసరమని కూడా నివేదిక తెలియజేస్తున్నది. ఈ నివేదికలోని మరికొన్ని ముఖ్యాంశాలు ఇవి:

"రాబోవు ఏడాదిలో ఎగుమతుల అభివృద్ధి ఆర్థిక విధానం వెనక లక్ష్యంగా యుండాలి. కృషిని త్వరితరం చేయడం అవసరం. ప్రసంగ మార్కెట్లు పోటీని ఎదుర్కొనడానికి వీలుగా ఎగుమతుల విధానాన్ని పరిశ్రమలకు ఇతర అదనపు సహాయం చేయడానికి తగు చర్యలను తీసికొనాలి.

ఎగుమతులను పెంపొందించడానికి అవసరమైతే దేశీయ వినియోగాన్ని పరిమితం చేయాలి కూడా.

వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తులు అధికమై, ఆదాయాలు పెరగాలి అవకాశాలు వున్నాయి.

అయితే, ఈ అదనపు ఆదాయాలకొన్ని ప్రత్యేకమైన రంగాలకు మాత్రమే పరిమితమై వుంటాయి. ఆ రంగాలు కేంద్ర పన్నుల పరిధిలో లేవు.

ఆదాయాలలో పెరుగుదలకు తగిన విధంగా హెచ్చు మొత్తాలలో పొదుపును ప్రోదుచేసే తద్వారా సమకూరగల వనరులను ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహకరంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో పెట్టుబడి పెట్టడానికి వినియోగించాలి.

వ్యవసాయోత్పత్తి ప్రస్తుత స్థాయి కొనసాగించిన పక్షంలో దుర్భర పరిస్థితిని రూపొందించి, విజయవంతంగా అమలు పరచడానికవసరమైన పరిస్థితులు ఉత్పన్నం కాగలవు రాబోవు కొంత సంవత్సరాలలో కాతియు ఆదాయాన్ని అధికతరం చేయడము ఎగుమతి వాణిజ్యాన్ని పెంపొందించడమే చేయడంలో ముఖ్యమైన పురోభివృద్ధి సాధించగల్గితే మాము కూడా.

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయడానికి రసాయనపు ఎరువులను అధికంగా దిగుమతి చేసి, నడిపి అవసరం. ఈ లక్ష్యం నెరవేరడానికి విదేశీ సహాయం ఎంతగానో ఉపకరించ గలదు.

రసాయనపు ఎరువుల ఎతికాలు ఫలితం కావడానికి ఎక్కువ కాలం అవసరమవడంవల్ల రాబోవు సంవత్సరంలో కొత్త ఎతికాలను చేపట్ట దగుమతులను ఎక్కువగా అధారపడడాన్ని లేదా రసాయనపు ఎరువుల అవసరాలను పరిపూరణ చేయడానికి కృషి జరపాలి.

ఆంధ్ర నుంచి
ధాన్యం ఎగుమతికి
30 లక్షల బోనస్

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— ఆహార మండలాలను రద్దుచేసే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలించడం లేదని నేడు రాజ్యసభలో వ్యవసాయ, ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ ఎస్. పి. షిండే తెలియజేశారు.

అయితే, రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చే నెలలో ఇక్కడ సమావేశమై, ఆహార మండలాల సమయంలో చేయదగిన మార్పులను గురించి పరిశీలించగలరని ఆయన అన్నారు.

ప్రొక్యూర్‌మెంట్‌కు ప్రోత్సాహకరంగా ఇచ్చే బోనస్ పథకాన్ని గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుత సంవత్సరంలోకూడా అది కొనసాగగలదని మంత్రి ప్రకటించారు.

ఈ పథకం కింద 1966-67లో సేకరించిన ధాన్యం విషయంలో ఆంధ్రప్రదేశ్ ఎకరా ఒకటికి ఇంతవరకు 30 లక్షల బోనస్ లభించిందని, ఈ పథకం అన్ని మిగులు రాష్ట్రాలకు వర్తిస్తుందని మంత్రి వివరించారు.

లోకంతీరు



"సభలో మద్య నిషేధం రద్దు చేయమని అడగడం ఎందుకూ? మీ కోటా పెంచమంటే సరిపోయేదిగా?"

నూతన దృష్టితో నాగసమస్య పరిశీలన
శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23— కొన్ని కొత్త డిమాండ్లు సంబంధించిన కారణంగా నాగ సమస్యను నూతన దృక్పథంతో పరిశీలించవలసి వుంటుందని నేడు హోంమంత్రి వై. బి. చవాన్ సూచించారు.

నాగ విద్రోహులతో కాల్పుల విరమణను అంగీకరించడం ఒక పక్షం కక్షలుగా వ్యవహరిస్తూవుంది. మరోపక్షం నష్టాలు తొలగిస్తున్న దృష్ట్యా పరిస్థితిని పునఃపరిశీలించాలని శ్రీ ఎలోడియా, శ్రీ బరువాలు కోరినప్పుడు శ్రీ చవాన్ ఈ విషయాన్ని తెలియజేశారు.

నాగ విద్రోహులు చైనీయులతో సంబంధాలను నెరపుతున్నారు. ఆయుధాలను సరఫరా చేసికొనడానికి ప్రయత్నిస్తున్న దృష్ట్యా సమస్యను నూతన దృష్టితో సమగ్రంగా పరిశీలించ వలసివున్నదని శ్రీ చవాన్ అన్నారు.

యు. పి. అధికార పక్షం
నాయకత్వ సమస్య

పరిష్కారానికి సమన్వయ సంఘం చే
ముగ్గురు సభ్యులతో సబ్ కమిటీ ఏర్పాటు

లక్నో, ఫిబ్రవరి 23—

శ్రీ చరణ్ సింగ్ స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకొనడంలో ఇప్పటి వరకు విఫలమైన ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్ దళ్ సమన్వయ సంఘం ఈ సమస్యను పరిష్కరించడానికి ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ సమస్యకు పరిష్కారమార్గాన్ని ఈ రాత్రిలోగా కనుగొనాలని సమన్వయ సంఘం ఆదేశించింది.

నాయకత్వ సంక్షోభానికి పరిష్కారం కనుగొనే కమిత్తం నేడిక్కడ సమావేశమైన సమన్వయ సంఘం సమావేశానికి సంయుక్త సోషలిస్టు పార్టీ మినహా మిగిలిన పార్టీలన్నీ హాజరైనవని.

ఈ ఉప సంఘంలో శ్రీ రమేశ్ సింగ్ (మితవాద కమ్యూనిస్టు) రామచంద్రబక్షా (ఎస్. ఎస్. పి.), రామ్ స్వరూప్ (ఇండిపెండెంట్) సభ్యులు.

ఈ కమిటీ నేడు రాత్రి సమావేశం కావడానికి ముందు కొత్త నాయకుని ఎన్నిక ఎకగ్రీవంగా జరిగేలా మార్గాన్ని సుగమం చేసే విధి కమిత్తం సంయుక్త విధాయక్ దళ్‌లోని వార్షిక నాయకులతో చర్చలు జరుపుతారు.

ఫిబ్రవరి 11వ తేదీన శ్రీ చరణ్‌సింగ్ లక్నో, ఫిబ్రవరి 23— రాజీనామా పరిణామంగా ఏర్పడిన సంక్షోభం వల్ల, విధాయక్ దళ్‌లోని పార్టీలమధ్య విభేదాలకు మాత్రమేకాక, ఆయా పార్టీలలో కూడా చీలికలకు దారితీసింది.

"తమిళనాడు"గా మద్రాసు రాష్ట్రం పేరుమార్పు
రాజ్యసభలో రాజ్యాంగ సవరణ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — మద్రాసు రాష్ట్రం పేరును "తమిళనాడు"గా మార్చే రాజ్యాంగ సవరణను డి. ఎం. కె సభ్యుడు శ్రీ ఎ. ఎం. సుబ్బయ్యన్ ఈరోజు రాజ్యసభలో ప్రతిపాదించారు.

సవరణ లక్ష్యాన్ని వివరించే పత్రంలో అయిన పేరు మార్పుకు దారితీసిన పరిస్థితి పేర్కొన్నారు.

రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులు
28వ తేదీన ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23— త్వరలో జరుగనున్న రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే కమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం 28వ తేదీన అసెంబ్లీ భవనంలో ముఖ్యమంత్రి ఛాంబర్‌లో సమావేశమౌతుంది.

236 మంది సభ్యులు గల అసెంబ్లీలో కాంగ్రెసు పార్టీ బలం 198 వీరు తెలికగా సభ్యులను ఎన్నుకొనవచ్చు.

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్యసభకు అడుగురిని ఎన్నుకొనవలసి వుంది.

నలుగురు కాంగ్రెసు అభ్యర్థులలోను ఇద్దరు మంత్రులు—డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కె. వి. రమణారెడ్డి వుంటారు

అభ్యర్థుల విషయమై అసెంబ్లీలో తీవ్రంగా మంతనాలు జరుగుతున్నవి.

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్యసభ మండలికి త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకొని తమలో తాము అవగాహనకు రావడం ద్వారా రెండు స్థానాలను గెలుచుకోవడానికి గల అవకాశాలనుగురించి ప్రతిపక్షాలు చర్చలు జరుపుతున్నారు.

'కచ్ అవార్డును ఇండియా గౌరవించగలదు'
రాష్ట్రపతిప్రసంగంపైచర్చకుసమాధానమిస్తూ లోకసభలో ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

149-66 ఓట్ల తేడాతో అభినందన తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

కచ్ అవార్డును ఇండియా గౌరవించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానం చెబుతూ తీర్పు పూర్తి పాఠాన్ని పరిశీలించిన వెంటనే మరొక ప్రకటన చేయగలనని ఆమె చెప్పారు.

అంతర్జాతీయ ఒప్పందానికి మనిషి కట్టుబడి వుండకపోతే అది విధారకరం కాగలదని ఆమె స్పష్టంచేశారు.

పాయింట్ 84, వర్దార్ పుట్, బయర్ బెట్, కరీంషాహ్, బర్పు బెట్, పూర్వపు బేలాబెట్, ఘోరాట్ గేయిండాబెట, మొత్తం నారాంబెట్, ఇండియా పైపున వున్నవని ప్రధాని అన్నారు.

రెహాంకి బజారుకు దక్షిణంగా వున్న కొద్ది భాగం, పిరోలాంలోపున్, కంజారి కోట, ధువాసి, దాద్‌బెట్ పాకిస్తాన్ పైపున వున్నట్టు నిర్ణయించడం జరిగిందని ప్రధాని అన్నారు.

ఐక్య సంఘటనల వైఫల్యం

కడచిన సంవత్సరం ప్రతిపక్ష సభ్యులకు తీవ్ర ఆశాభంగం కలిగించిందని ప్రధాని అన్నారు.

హడావిడిగా ఏర్పరచిన ఐక్య సంఘటనలు ఒక్కొక్కటే కూలిపోతున్నాయని ఇహనా "ఐక్యతా భారం" కింద అవి విచ్ఛిన్నమయిపోతాయని ప్రధాని అన్నారు.

ఐక్య సంఘటనల వైఫల్యానికి ప్రతిపక్షం, కేంద్రాన్ని, కాంగ్రెసును నిందిస్తున్నారని ఆమె అన్నారు. అయితే అసలు కారణం ఐక్య సంఘటనలలో అంతర్గతంగా వున్న వైరుధ్యాలు అని ఆమె అన్నారు.

దేశం అనేక కీలక సమస్యలను ఎదుర్కొంటున్నదని, ప్రతిపక్షాలు ఎంత నిరాశతో వున్నప్పటికీ సమస్యలను సక్రమంగా పరిష్కరించగలమని దేశం పురోగమించగలదని ప్రధాని అన్నారు.

దేశం మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలను ఎదుర్కొంటున్నదని, అవి ముఖ్యమైనవని, వీటికి ముఖ్యమైనవి ప్రజాస్వామ్యం, సెక్యులరిజం అని అన్నారు. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం ప్రాతిపదికన మన సమాజం నిర్వహణ ప్రాంభించిందని ఆమె అన్నారు.

ఈ సమస్యలను సంకుచిత పార్టీ, ప్రాంతీయ పాక్షిక దృష్టితో చూడకూడదని. "పరిస్థితులు" వాటిని పరిశీలించాలని ప్రధాని అన్నారు

డాక్టర్ పరస్పరత విషయంలో పెక్కుమంది సభ్యులు ప్రదర్శించిన ఆవేదనతో తాను కూడా పాలుపంచుకొంటున్నానని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

దేశ సమైక్యతను పరిరక్షించడం పార్లమెంటు కర్తవ్యమని ఆమె అన్నారు.

దేశ సమైక్యతను ప్రభుత్వం భాషా పట్టం తీసుకు రావడం ద్వారా బలహీన

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్ర ఆర్థిక స్థితిపట్ల
అసెంబ్లీలో అన్నిపక్షాల
సభ్యుల ఆందోళన
—బడ్జెట్టుపై నాల్గవరోజు చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23—

రాష్ట్రం ఎదుర్కొంటున్న "నిస్సహాయ ఆర్థిక పరిస్థితి" పట్ల నేడు అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెసు సభ్యులు కూడా తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు

బడ్జెట్టుపై నాల్గవ రోజు చర్చ పందర్భంలో కాంగ్రెసు సభ్యులు కోన ప్రభాకరరావు మాట్లాడుతూ మద్యనిషేధాన్ని రద్దు చేయాలన్న ఆనతికారి తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టినపక్షంలో ఓటు వ్యతిరేకి ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా కాంగ్రెసు సభ్యులు కూడా ప్రతిపక్షాలతో కలసి ఓటు చేయాలరని హెచ్చరించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విరుల కొరత అన్న సాకుతో నిర్లక్ష్యం చేయబడుతున్న రైతుల సహనాన్ని పరీక్షించవలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులు "అలుగుటయే ఎరుగని మహా మహితాత్ములు"అని అయన కొనియాడారు. రైతులు తిరుగుబాటుకు ఒడిగట్టితే ఎదురుగా వారిని కట్టడిచేయరాదని శ్రీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

రాష్ట్రప్రభుత్వం ఆర్థిక విధానాన్ని మార్క్సిస్టు వాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, పి. డి. ఎ. వాయకుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి విమర్శించారు.

కేంద్ర ఋణాలను సంపాదించడానికి రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులను శ్రీ నాగిరెడ్డి విమర్శించారు. ఈనాడు మనం తీసుకొంటున్న ఋణాలన్నీ తిరిగి కేంద్రం నుంచి తీసుకొన్న ఋణాలకు వడ్డీ చెల్లించడానికి మాత్రమే ఉపయోగపడుతున్నదని శ్రీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

నిర్యాణము



మా తండ్రిగారైన నందిగం వీరరాఘవయ్య గారు ది. 15-2-68 గురువారం రాత్రి గం. 12 10 కి లోకి వర్గమునకు ది. 23-2-68 శుక్రవారం ఏలూరు ఎడమ వీధి. (గాంధి మైదానములో) మా స్వగృహమున పెద్దకార్యము జరుపబడును. గాన తెలియపరచడమైనది.

ఇ

మనుమరులు : నందిగం అచ్యుతరామారావు,
ఏలూరు. " సత్యనారాయణ,
14.2.68 మనుమరాలు : " హేమలత.

1968 ఫిబ్రవరి 24 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
మాఘ బహుళ ఏకాదశి
ఏకాదశి మ॥ 3.42 పూర్వాషాఢ రా॥ 9.13
వర్జ్యం: తె॥ 4.59 నుంచి 6.34 వరకు

1968 ఫిబ్రవరి 25 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సరి
మాఘ బహుళ ద్వాదశి
ద్వాదశి: మ॥ 2.18 ఉ॥ తరువాత రా॥ 8.30
వర్జ్యం: రా॥ 12.26 నుంచి 2.01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇంజనీర్ల సమస్య

రాష్ట్రంలో ఇంజనీర్ల నిరుద్యోగ సమస్యపై ముఖ్యమంత్రి మొన్న శాసన సభలో వెల్లడించిన వివరాలు ఆశ్చర్యకరంగా వున్నాయి; అవి ఆందోళన సయితం కలిగిస్తున్నాయి.

మొత్తం 10 వేల 440 మంది ఇంజనీర్లు నిరుద్యోగులుగా వున్నారని శ్రీ బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు. ఏ దృష్టితో చూచినా ఇది చాలా పెద్ద సంఖ్య.

ఇటీవల రిటైరై అయిన ఇంజనీర్లలో డిగ్రీలున్నవారు 415 మంది, డిప్లొమా దారులు 2,225 మంది వున్నారట మిగిలినవారు ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులై అసలు ఉద్యోగాలే దొరకని వారు. 1963లో ఉత్తీరులైన వారిలో నూటికి 50 మందికి ఉద్యోగాలు దొరకలేదు. ఆ తర్వాత రెండేళ్లలో – 1966 67లో– ఉత్తీర్ణులైనవారు నూటికి నూరుమంది నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. వీరిలో డిగ్రీ పొందినవారు 2,500 మంది. డిప్లొమాలు పొందినవారు 5000 మంది.

ఈ అంకెలు నిజంగా విభ్రాంతిని కలుగజేస్తున్నాయి. ఒకప్పుడు ఇంజనీరింగ్ చదవడమన్నా, ఇంజనీర్గా ఉద్యోగం చేయడమన్నా సంఘంలో గొప్ప పరపతికి కారణంగా వుండేది. అటువంటి రంగంలో ఇంత దారుణమైన నిరుద్యోగం ప్రబలడం ఊహాతీతంగా వుంది.

దేశంలో పందవర్ష ప్రణాళికలు అమలు జరుగుతున్నాయి. ఇప్పటికి మూడు ప్రణాళికలు పూర్తి అయినాయి నాల్గవది కొంత కాలం వాయిదా పడినప్పటికి, ప్రస్తుతం ఏక వర్ష ప్రణాళికలు అమలు జరుగుతున్నాయి.

ఈ ప్రణాళికల క్రింద ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయి. ప్రాజెక్టులు నిర్మాణమవుతున్నాయి. ఒక బృహత్తర స్థాయిలో దేశ పునర్నిర్మాణ కార్యక్రమం జరుగుతున్నది. ఇందు కోసం కొన్ని వేలకోట్ల రూపాయలు మంచినీళ్ల వలె ఖర్చయిపోతున్నాయి.

దీనికి ఇంత బృహత్కార్య క్రమ నిర్వహణలో మనకు ఇంజనీర్ల కొరత ఏర్పడి వుండవలసింది. ఎక్కడెక్కడి ఇంజనీర్లు చాలక పోయి వుండవలసింది. అటువంటిదేమీ లేకపోగా వున్న ఇంజనీర్లే ఎక్కువ కావడం, ఉద్యోగాలలో ఉన్నవారిని రిటైర్ చేయాలసి రావడం ఆశ్చర్యాలలో కెల్లా ఆశ్చర్యకరమైన సంగతి.

దీన్నిబట్టి ఒకటే అనుకోవలసి వస్తున్నది. మన ప్లానింగ్‌లోనే ఎక్కడో ఏదో లోపంవుండి వుండాలి. మన అరి పథకాలలోనే ఏదో దోషం వుండివుండాలి. లేకపోతే దేశం ఇంతగా అర్థికంగా వెనుకబడివున్న పరిస్థితిలో మనకు ఇంజనీర్ వంటి వారు ఎక్కువ కావడమంటూ జరిగదు

ఇంజనీర్ల నిరుద్యోగాన్ని నివారించడానికి ప్రభుత్వం కొన్ని ఉపాయాలను ఆలోచిస్తున్నటు సెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారు. తృతీయ ప్రణాళికలో కొన్ని ప్రాజెక్టులు పూర్తి కావడం, పనికి ఎక్కువ కాలం నిధులు పారితి కావడం రిటైర్ మెంటు కారణాలుగా ఆయన పేర్కొన్నారు. నిజమే కొన్ని ప్రాజెక్టుల పూర్తి అయివుండవచ్చు. కాని, పూర్తి కావలసిన ప్రాజెక్టులు ఇంకా ఎన్నో వున్నాయి. ఇంకా చేపటవలసినవి ఎన్నో వున్నాయి అందుచేత ప్రాజెక్టులు అయిపోయి, ఇంజనీర్లకు పనిలేక పోవడమనే ప్రశ్న ఇప్పటిలో ఉత్పన్నం కారాదు.

ఇంజనీర్ల ఉద్యోగాలు నిల్పించడానికి మెయిన్ ఇరిగేషన్ పథకాలు, గ్రామాలకు మంచి నీటి పథకాలు మొదలైన వాటిని గురించి ఆలోచిస్తున్నటు ముఖ్యమంత్రి తెలియజేశారు. ఇంకా డిజైన్లు, అంచనాలు తయారుచేసే పని వారికి అప్పగించనున్నటు తెలిపారు. కళాశాలలో, పాలిటెక్నిక్స్‌లో సీట్లను తగ్గించే ఆలోచన కలదని కూడా చెప్పారు. ఈ చర్యలన్నీ అవసరమే. ఇకపై రిక్రూట్‌మెంట్ జరిగదని హామీ ఇవ్వడం కూడా ముదావహమే.

ఇవన్నీ సత్వరమే చేయవలసిన పనులు. కాని, దీర్ఘకాలిక దృష్టితో, ఈ సమస్యను ఎదుర్కొనడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం యత్నించాలి. ఇంజనీర్ల నిరుద్యోగం ప్రత్యేకించి మన రాష్ట్రానికి పరిమితమైన సమస్య కాదు. అన్ని రాష్ట్రాలలోను ఉన్నదే. అది జాతీయ సమస్య. కనుక కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సమస్యపై శ్రద్ధవహించి పరిష్కారి మార్గాలను అన్వేషించాలి. ప్రణాళికా బద్ధమైన అరికాభివృద్ధి కృషిని ప్రారంభించిన పదిహేడేళ్ల తర్వాతి. ముఖ్యమైన ఇంజనీరింగ్ రంగంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎందుకు సంభవించిందో దర్యాప్తు చేసితగు నివారణోపాయాలను కనుగొనాలి. అవసరమైన విధంగా రాష్ట్రాలకు ఈ విషయంలో తోడ్పడాలి.

విఫల ప్రయత్నాలు

వియత్నాం యుద్ధం గిడుపుకోసం మొత్తం ప్రపంచం ఎదురు చూస్తున్నది దురదృష్టవశాత్తు అట్టి అవకాశం నానాటికి వెనుకకు పోతున్నది.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మరొకసారి వాషింగ్టన్ హానోయ్‌ల మధ్య శాంతి ప్రయత్నం చేశారు. మరొకసారి విఫలు రయ్యారు.

ఇటీవల దక్షిణ వియత్నాంలో వియత్కాంగ్ గెరిల్లాలు ఒక్కుమ్మడిగా దేశమంతటా విజృంభించారు. అయిదు లక్షలకు పైగా సైనికులతో, అపార విమాన, నౌకా బలాలతో యుద్ధం చేస్తున్న అమెరికాను వారు ఒక్క ఊపు ఊపారు. దీనితో అమెరికా ప్రతిష్ఠ బాగా దెబ్బతిన్నది. అగ్ర రాజ్యాలలో ప్రథమ స్థానం వహిస్తున్న అమెరికా కేవలం ఒక చిన్న దేశంలోని కొద్దిమంది గెరిలాలకు సమాధానం చెప్పలేక పోతూ వుండడం ప్రపంచాన్ని విభ్రాంతిలో ముంచివేసింది

ఇంత దెబ్బతిన్న తర్వాత అమెరికా ఏమి అఘాయిత్యానికి పాల్పడుతుందోనన్న భయంతో, సమితి ప్రధాన కార్యదర్శి మరొకసారి అత్యవసరంగా శాంతికృషిని ప్రారంభించడం జరిగింది. న్యూఢిల్లీ, మాస్కో, లండన్, పారిస్ నగరాలను సందర్శించి ఆయా ప్రభుత్వాధి నేతలతో మంతనాలు జరిపారు. వాషింగ్టన్ వెళ్లి ప్రెసిడెంట్ జాన్సన్, ఆయన విదేశాంగ మంత్రి డీన్‌రస్క్‌లతో చర్చలు చేశారు. అంతకుముందు ఉత్తర వియత్నాం దౌత్య ప్రతినిధులతో సయితం ఆయన సంప్రతించారు.

అయితే, ఇతికృషి బూడిదలో పోసిన పన్నీరువలె వృథా అయిపోయింది. ఆయన తన కృషిని ప్రారంభించకముందు పరిస్థితి ఎలా వుందో అలాగే మిగిలిపోయింది. అటు ఉత్తర వియత్నాం వైఖరిలో గాని ఇటు అమెరికా వైఖరిలోగాని కించిన్మాత్రమైన మార్పు రాలేదు.

హానోయ్ ఫలప్రదం కాగల శాంతి చర్చలలో పాల్గొనడానికి సంసిద్ధతను ప్రకటించాలి. దక్షిణ వియత్నాంలో తన సైనిక జోక్యాన్ని తగ్గించుకొనాలి. అంతవరకు తాను ఉత్తర వియత్నాంపై దాడులను విరమించబోనని అమెరికా భీష్మించుకు కూర్చుంది.

అమెరికా విమానాల దాడులను ముందుగా విరమించాలి. యుద్ధ చర్యలను ఆపివేయాలి. అంత వరకు ఉత్తర వియత్నాం శాంతి చర్చల ప్రవేశానికి అంగీకరించనంటున్నది.

ఇవి ఉభయదేశాల వైఖరులు. వీటిలో పెద్దగా తేడా లేనటు కనిపిస్తుంది, కాని, వెరి కుదిరితే గాని పెళ్లి కుదరదు, పెళ్లి కుదిరితేగాని వెరి కుదరదన్న, సామెతలో వలె పరిస్థితి ప్రతిష్టంభించి పోయింది, ఎవరి వైఖరి ఎక్కువ సమర్థనీయమన్న ప్రశ్నకు ఇక్కడ తావులేదు. ఒక మహా ప్రమాదం ముంచుకు రాగల తరుణంలో పట్టుదలలకు పోయి ప్రయోజనం లేదు. ఎవరో ఒకరు తగ్గాలి.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అభిప్రాయం ప్రకారం అమెరికా విమానాల దాడులను విరమించిన రెండు మూడు వారాలలో హానోయ్ శాంతి చర్చలకు సంసిద్ధం కాగలదని తెలియవస్తున్నది. హానోయ్ ఇటీవల చేస్తున్న ప్రకటనలు కూడా ఈఅభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. ఒక అగ్ర రాజ్యంగా, ప్రపంచ శాంతికి ప్రధాన బాధ్యత వహించవలసిన దేశంగా అమెరికా తానొక అడుగు ముందుకు వేయడం సమంజసం కాదా?

అధికారభాషా సమస్య – హిందీ దురభిమానుల సృష్టి కాదా?

శ్రీ వేమూరి అంజనేయశర్మ

ప్రతి సంవత్సరం మద్రాసులో నీడు నేలమంచి పది నేల వరకు విద్యార్థులు హిందీ పరీక్షలకు హాజరవుతున్నారు. వారిలో నాలుగు భాషల విద్యార్థులూ చేరివున్నారు. ప్రభుత్వ కళాశాలలో హిందీ చదువుతున్న విద్యార్థుల సంఖ్య దీనిలో చేరలేదు. ఆ సంఖ్య వేరుగా వున్నది.

ఆంధ్ర, మైసూర్ ప్రాంతాలు రెండూ దక్షిణ దేశంలో మిగిలిన రెండు ప్రాంతాలకంటె హిందీ ప్రచారంలో ముందున్నవి. ఇవి రెండూ హిందీని బాగా చదువుకున్న ప్రాంతాలు. హిందీపట్ల అభిమానం కలిగిన ప్రాంతాలు. కేరళ కూడా అంతే. కేరళకంటె తమిళనాడు హిందీ విద్యార్థుల సంఖ్య పరిమితంలో ముందు వున్నది. కేరళ కంటె తమిళనాడులో ఎక్కువమంది హిందీ చదువుతున్నారు. ఏమైనా మిగిలిన ప్రాంతాల కంటె తమిళ నాడులో హిందీ వ్యతిరేకత కూడా ఎక్కువగా కనిపిస్తున్నది. 1965లో జరిగిన హిందీ వ్యతిరేకోద్యమంలో కూడా ఆంధ్ర, మైసూరు ప్రాంతాలలోని తమిళ వాసులకి సరిహద్దులలో వున్న కొన్ని ఎదుళ్లలో కొంత అలజడి జరిగినా ఆంధ్ర, మైసూరు ప్రాంతాలు ఆ ఉద్యమంలో పాల్గొనలేదు.

కాని, ఈసారి పరిస్థితి మారినట్టు కనిపిస్తున్నది. ఆంధ్రలో కూడా ఈ హిందీ వ్యతిరేకోద్యమం బాగా ఎత్తుకుంటున్నది. దానికి కారణ మేమిటి? ఈ సమస్యను గురించి ఆలోచించడానికి పూర్వం హిందీ ప్రచారోద్యమ చరిత్ర పునశ్చరణ కనం చేసుకొనడం అవసరం. 1915 లో దక్షిణ దేశంలో మహాత్మా గాంధీ హిందీ ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు. ఆనాటి నుంచి దక్షిణ దేశవాసులు జాతీయోద్యమంలో హిందీ ప్రచారాన్ని ఒక భాగంగా భావించి హృదయపూర్వకంగా ఈ ఉద్యమానికి సహకరించారు. మొదటి రోజులలో ఉత్తర దేశం నుంచి కొంతమంది కార్యకర్తలు, కొంత దన సహాయం లభించినా మహాత్ముని దూరదృష్టి కారణంగా 1925, 1926 నుంచి దక్షిణదేశం స్వావలంబన సిద్ధాంతాన్ని అనుసరించింది. ఈ రోజు కార్యకర్తల కొరవలగాని, ఆర్థికంగాని దక్షిణదేశంలోని హిందీ ప్రచార సభలు ఉత్తరదేశం మీద ఏ మాత్రం ఆధారపడడం లేదు

హిందు స్థానీ

1947లో మనం స్వాతంత్ర్యం పొందినా మహాత్ముని ఇంగ్లీషు రాని భారతదేశాన్ని ఎదిరించి, జాతీయ ప్రభుత్వం ఏర్పరచింది. రాజ్యాంగ నిర్మాణసభ జాతీయ భాషా సమస్యను పరిష్కరించవలసిన వచ్చిన సమయంలో రాజభాషా సమస్య పెద్ద చిక్కు సమస్యగా పరిణమించింది. జాతీయపూర్వం హిందీ పఠించాడు కొంతమంది చేసిన వాదానికి ఎదిగి మహాత్మా గాంధీ హిందూస్తానీ పేరు స్వీకరించమన్నారు. ఉత్తర దేశంలో హిందీ, ఉర్దూ సమస్య వుండదు కనుక, అది హిందూముస్లిం సమస్యగా మారి పక్కదారిపట్టించి వేయడంవల్లను గాంధీజీ చెప్పిన సలహా హిందీవాదులకు నచ్చలేదు. వారు గాంధీజీకి కూడా ఎదురు తిరిగారు. ఈ వివాదమంతా రాజ్యాంగ చర్చలలో రాజభాషా సమస్యను చర్చించిన సందర్భంలో జరిగి తీరవలసి వస్తుంది. తీవ్రమైన సంఘర్షణ జరిగిన తరువాత హిందీ రాజభాషగా అంగీకరించబడింది. హిందీ భాష భారతదేశంలో ప్రాంతీయ భాషలన్నిటి నుంచి శబ్దాలాన్ని స్వీకరించవలసి వుంటుంది. ఒక ప్రాంతంవారి మాతృభాషగా గాక యావద్భారత దేశానికి సంబంధించిన భాషగా రూపొందవలసిన ఆవశ్యకతను కొన్ని అల్పాంతరకరంగా వున్నా మన మాత్రమే తాను చెప్పానని హోం మంత్రి అన్నారు.

షేక్ అబ్దుల్లా వర్ణనకైకొని సమస్యను గురించి ఆ రాష్ట్రానికి ముఖ్య మంత్రి తన కొక లేఖ వ్రాశారని శ్రీ చావన్ చెప్పారు.

మీరట్ అల్లర్లలో 18 మంది మరణించారని, 88 మంది గాయపడినారని హోం మంత్రి వివరించారు. 50 మంది పోలీసులు కూడా గాయపడినట్లు ఆయన తెలియజేశారు. ఈ అల్లర్లలో మరణించిన వారిలో ఎక్కువ మంది ముస్లింలేనని శ్రీ చావన్ చెప్పారు.

సంకర జాతి జెర్సీ ఆవుల కొనుగోలుకు విరివిగా బుణాలు

ప్రభుత్వానికి రాష్ట్ర పశు పెంపకందార్ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 23— ఆంధ్ర ప్రదేశ్ పశుపెంపకందార్ల సంఘం కార్యవర్గ సమావేశం మొన్న ఇక్కడ శ్రీ వి. బారిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లా స్థాయి సంఘాలను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర స్థాయిలో సర్వసభ్య సమావేశాన్ని ఎప్రిల్ నెలలో విజయవాడలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

పశుకర జాతి జెర్సీ ఆవులను, ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేయడానికి సరిగా బుణాలు, సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వానికి సమావేశం విజ్ఞప్తిచేసింది. పశువులకు పుష్టికరమైన ఆహారం అవసరమని గురించి ఎక్కడ పెంపకం దార్లకు బోధించాలనే కూడా తీర్మానంలో పేర్కొంటారు.

అకివీడు, ఫిబ్రవరి 23— ఇక్కడకు మైలు దూరంలోవున్న తుప్పులపాడులో, గ్రామ సర్పంచు, వర్తకసంఘం అధ్యక్షుడు శ్రీ పాండు రంగస్వామి ఆత్మహత్యలను జరిపినారు. చివరి రోజున వారి పేలవాం పేదలకు అన్నవస్త్ర దానం చేసినట్టు వర్తకసంఘం కార్యదర్శి శ్రీ వుంగరాల వీరవెంకయ్య తెలియచేశారు.

సహకార క్షేత్రాలలో ఆధునిక వ్యవసాయం

దివిసీమ సంఘాల సమాఖ్య సూచన

అవనిగడ్డ, ఫిబ్రవరి 23 — కృష్ణాజిల్లా దివిసీమ సహకార వ్యవసాయ క్షేత్రాన్ని ఆధునికంగా నిర్వహించడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టడానికై, సంఘంలో సరిపోయిన సహకారాన్ని, వృద్ధి చేయడానికి కేంద్ర సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ దివిసీమ సహకార వ్యవసాయ సంఘాల అధ్యక్షులు అవనిగడ్డలో మొన్న సమావేశమై తీర్మానించారు.

సభకు కృష్ణాజిల్లా వ్యవసాయ సంఘాల కమాన్డ్ ప్రెసిడెంటు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహిస్తూ దివిసీమ, పశుహత్ ప్రణాళికను అమలుపరుచడంగా నిర్వహించవలసిందిగా అధ్యక్షులను కోరారు.

శ్రీ పెనికి రాధాకృష్ణ తొలుత స్వాగతం చెప్పారు. సహకార సంఘాల దివ్యాటి రిజిస్ట్రారు శ్రీ అబ్బూరి శ్రీరామమూర్తి మాట్లాడుతూ సంఘం పట్టులు సమర్థవంగా కడిపింది అని చెప్పవలసినన్నారు.

దివిసీమ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు శ్రీ పిట్టినల వెంకటనుబ్బారావు, సంఘాయతి సమితి అధ్యక్షులు శ్రీ అన్నవరెడ్డి సత్యనారాయణ, కొమరిశెట్టి అధికారి ఇన్స్పెక్టరు శ్రీ రామమూర్తి సొసైటి అధ్యక్షుల కార్యాలయ గురించి హెచ్చరించారు.

శ్రీ అబ్బూరి శ్రీరామమూర్తి స్పెషల్ దివ్యాటి రిజిస్ట్రారుగా ప్రమోషనుపై వెళ్ళే సందర్భంగా, దివిసీమ సహకార వ్యవసాయ ప్రణాళికను రూపొందించడానికి అయిన చేసిన కృషిని అభినందిస్తూ తీర్మానించారు.

శ్రీశైలం యాత్రకు స్పెషల్ బస్సులు

బందరు, విజయవాడ, జగగయ్యపేటల నుంచి

విజయవాడ, ఫిబ్రవరి 23— మహా శివరాత్రి ఉత్సవం సందర్భంలో ఫిబ్రవరి 25వ తేదీన విజయవాడ, మచిలీపట్నం, జగగయ్యపేటల నుంచి శ్రీశైలానికి స్పెషల్ ఆర్. టి. సి. బస్సులు నడుస్తాయి. అవి 27 వ తేదీన తిరిగి వస్తాయి. యాత్రికుల సౌకర్యార్థం ఈ పై మూడు బస్సు డిపోలలో శ్రీశైలం యాత్రకు ముందుగానే టిక్కెట్లు ఇవ్వడానికి ఏర్పాటు జరిగాయి. టిక్కెట్ ధరలు విజయవాడ నుంచి ఎన్నిండు రూపాయలు మచిలీపట్నం జగగయ్యపేటల నుంచి 14 రూపాయలు.

జనవాక్యం

గోదావరి బరాజ్ ప్రాధాన్యం

పాత గన్నవరంలో ఫిబ్రవరి 1 వ తేదీన జరిగిన రైతుల సమావేశంలో నేను జిల్లా అభివృద్ధి బోర్డులు చేసిన విజ్ఞప్తిపై "ఆంధ్రజ్యోతి" 19.2.68 తేదీ సంచికలో ప్రచురించిన సంపాదకీయ వ్యాఖ్యను చూచి నేను ఆశ్చర్యపడ్డాను.

గోదావరి బరాజ్ యొక్క ప్రాముఖ్యాన్ని ఎవ్వరును కాదనలేదు. దానికి ద్వితీయ ప్రాధాన్యాన్ని ఇవ్వాలని నేను అనలేదు. ఈ ప్రాంతంలో ముప్పుగుటేటి పాయదల పొడవుగాలను కలిగించడం తక్షణావసరమని మాత్రమే నేను గట్టిగా వక్కాణించాను. ఈ ప్రాంతంలో అట్టి పొడవుగాలు దాని వంతగా లేకపోవడంవల్ల రైతులు పడుతున్న చెప్పనలవికాని బాధలను గురించి.

సకాలంలో తర్మ సేమకోవలసిన అవసరికరమ గురించి మాత్రమే కలెక్టరుకు విజ్ఞప్తి చేయడంజరిగింది. మీకు మరొక విషయం చెప్పదలచాను. ముదుగు వీటి పాయదల అభివృద్ధి కార్యక్రమం ప్రతిపాదన ప్రకారం అగ్రికల్చరల్ రిహైనెస్స్ కాల్వ రేనని మంచి ఋణం తీసుకొని వ్యయమంతా రైతులే భరిస్తారు. ఆ ఋణాన్ని తిరిగి తీర్చ వలసిన బాధ్యత రైతులదే. కనుక ఈ స్కీమును రైతుల సహకారంతో నే నిర్వహించవలసి వుంది.

డ్రెయినేజి స్కీమును అమలుచేయడం వల్ల ఎకరానికి మూడు నాలుగు బస్తాల దాన్యం అదనంగా పండుతుంది. రైతుల సహకారంతో. అధికాహారోత్పత్తి ఉద్యమానికి దోహదకరంగా డ్రెయినేజి పథకాలను అభివృద్ధి చేయాలని తల్లాలో తల్లా మొదటగా ప్రచారంచేసిన మా సంఘాయతి సమితి మాత్రమేనటంతో మీకు విశదం చేయగోరుతున్నాను. మొత్తం స్కీము వ్యయాన్ని రైతులే భరిస్తారు. అదే దాని ఆశయం బరాజ్ స్కీము, ముదుగు వీటి పాయదల స్కీము ఎట్టి సంబంధం లేదని స్పష్టపరచుతున్నాను. బరాజ్ స్కీము విషయం మాకు పూర్తిగా తెలుసు.

బరాజ్‌ను అమలుపరుస్తే కాలంలో పూర్తి చేయడానికి కావలసిన అగ్రిమెంట్లను యూపొందించడంలో సమితి ప్రాంతంలోని గ్రామపంచాయతీ సర్పంచులు, సమితి అధికారులు, ఇతర ప్రముఖులు ఎంతో సహకరించారు. సమితి ప్రాంతం నుంచి నూటికి 80 వంతులు ఇట్టి సహకారం లభించింది, ఇది ఎలాగ నిగిటు కంటె చాల ఎక్కువ.

నా అభిప్రాయాలను పాఠకులు సరిగా అర్థంచేసుకోవడానికి వీలుగా నా లేఖను సాధ్యమైనంత త్వరలో మీ పత్రికలో ప్రచురించగోరుతున్నాను.

బి. వి. సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు, ఎంపాయతి సమితి,
పా. గన్నవరం, తూర్పుగోదావరి, జిల్లా.

మునిసిపల్ అడ్వకేట్ల గుమాస్తాలకు ఫీజు

ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రతి మునిసిపాలిటీలోని అడ్వకేట్లు అడ్వకేటుగా పనిచేయడంకంటె అడ్వకేటు ఫీజును దుర్వినియోగం ఇస్తారు. మునిసిపాలిటీ గ్రేడు ప్రకారం స్పెషల్ ఫీజు ఇస్తున్నారు. దానికి ఫీజు కాకుండా ఫీటిషన్లకు ఫీజు వేరుగా ఇస్తారు. అక్కడ పనిచేసే గుమాస్తాకు మాత్రం రైటింగ్ ఫీజు అనినాను మాత్రంగా 50 పైసలు మునిసిపాలిటీవారు పనిచేసేవారికి మాత్రం ఇస్తున్నారు.

ప్రస్తుత అర్థిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని, ప్రాసు రైటింగ్ ఫీజు అనడానికి బదులు ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉద్యోగుల మునిసిపాలిటీ అవు అడ్వకేటుకు నంపే ప్రతి పనికి లా పామా అంటంపు ఫీజు రెండు రూపాయలుకాక అనంగా మూడు రూపాయలను అక్కడ పనిచేసే గుమాస్తాకు చెల్లించాలంటే పనేమి పట్టం పనిరంతర పరిపాలనంగా కొనుగుతున్నాను.

తురిగ బుచ్చి రామారావు,
ఆకివీడు.

"పరీక్షలు వాయిదా"

గత అకోబరులో మొదట్టి రెగ్యులేషన్ పరీక్షలు వ్యవధిలేక ఉద్యోగులు కొనసాగించిన అంచే కొన్ని తరగతులకు 20 రోజుల మూసివేయడం జరిగింది. మరల ఇటీవల హిందీ వ్యతిరేకోద్యమంవల్ల తరగతులను మున్నటి వరకు మూసివేయడం జరిగినది. అన్ని తరగతులకు సరిపోవడం సిలబస్ పూర్తికాలేదు. కనుక, విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా మూడు విశ్వవిద్యాలయాలకు ఎప్రిల్ నెలలో 15 రోజులు పరీక్షలు జరపవలసినదిగా విశ్వవిద్యాలయాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఎప్రిల్ పరీక్షలను మే నెలలో జరిగేటట్లు ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు ప్రోత్సాహం కల్గించడానికి వీలు కలుగుచేయవలసి కోరుచున్నాను.

పిన్నమనేని భూపాలరాయుడు.
ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన సంఘం, గుడివాడ.

ఉపాధ్యాయులకి సన్మానం

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 23— కాకినాడ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు రిటైర్డు హెడ్మాస్టరు శ్రీ ఎ. వి. రామనాథంగారికి శ్రీ వి. సంకటరత్నం అధ్యక్షతన ఇక్కడ సన్మానం జరిగింది. ఉమ్మడి సౌత్ టీచర్ల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మూడు గంటలకు సన్మానం చేస్తారు.

అబ్దుల్లా పై నేరారోపణలు

త్వరపడరాదని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సలహా యిచ్చినట్టు శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23—

షేక్ అబ్దుల్లా ఇటీవల చేసిన కొన్ని ప్రసంగాలు "అభ్యంతరకరంగా" వున్నవని హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోకసభలో పేర్కొన్నారు

మీరట్‌లో అయిన చేసిన ప్రసంగాలు అక్కడ మత కలహాలకు దారి తీసినవన్న వార్తలపై పెక్కుమంది అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ షేక్ అబ్దుల్లాపై త్వరపడి నేరం ఆరోపించవద్దని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం సలహా యిచ్చినట్టు శ్రీ చావన్ తెలియజేశారు.

మీరట్ మత కలహాలకు కారణాలను గురించి రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదని శ్రీ యశ్‌పాల్‌సింగ్ మరికొందరు అడిగిన ప్రశ్నలకు హోం మంత్రి సమాధానం చెప్పారు. అయినప్పటికి నేరం మోపి పరారణ జరపడానికి ముందు న్యాయశాస్త్రానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించవలసి వుంటుందని శ్రీ చావన్ వివరించారు.

ఈ సమస్యపై సభవారు అరగంటసేపు చర్చించారు. దేశంలో కొన్ని ప్రాంతాలలో జరుగుతున్న మత కలహాలపట్ల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ అల్లర్లు జరగడం "దురదృష్టకరమ"ని శ్రీ చావన్ అన్నారు తమ పాత్ర, బాధ్యతలను ప్రభుత్వం పరిశీలించాలని ముస్లింలు భావించడం న్యాయసమ్మతమేనని ఆయన అన్నారు.

అల్ప సంఖ్యాక వర్గాలవారికి మరింత రక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు.

దేశంలో మతపరమైన రాజకీయాలు వుండడాన్ని శ్రీ చావన్ గర్హించారు.

కొంతమంది పార్లమెంటు సభ్యులతో కలసి తాను మీరట్ పరిస్థితిని పరిశీలించానని, అల్లరి ముస్లింలు భయభ్రాంతులై వున్నారని ప్రొఫెసర్ హారిస్ ముఖర్జీ అన్నారు.

ప్రభుత్వం ఆత్మ విమర్శకు బదులు షేక్ అబ్దుల్లాను నిందించే ధోరణి అవలంబించడాన్ని తాను అర్థం చేసుకోనలేక పోతున్నానని ఆయన అన్నారు

ఈ సలహాలను పట్ల ప్రభుత్వం చాలా అసంతృప్తి కరంగా వున్నదని శ్రీ చావన్ చెప్పారు.

మతకలహాలను గురించి దర్యాప్తు జరపవలసిందిగా ప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించినదని శ్రీ చావన్ సమాధానం చెప్పారు.

మతకల్లోలాలకు షేక్ అబ్దుల్లా బాధ్యుడని తాను చెప్పలేదని, అయితే ఆయన ప్రకటనలు కొన్ని అభ్యంతరకరంగా వున్నవని మాత్రమే తాను చెప్పానని హోం మంత్రి అన్నారు.

షేక్ అబ్దుల్లా సమస్యను గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి తన కొక లేఖ వ్రాశారని శ్రీ చావన్ చెప్పారు.

మీరట్ మత కలహాలకు కారణాలను గురించి రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదని శ్రీ యశ్‌పాల్‌సింగ్ మరికొందరు అడిగిన ప్రశ్నలకు హోం మంత్రి సమాధానం చెప్పారు. అయినప్పటికి నేరం మోపి పరారణ జరపడానికి ముందు న్యాయశాస్త్రానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించవలసి వుంటుందని శ్రీ చావన్ వివరించారు.

ఈ సమస్యపై సభవారు అరగంటసేపు చర్చించారు. దేశంలో కొన్ని ప్రాంతాలలో జరుగుతున్న మత కలహాలపట్ల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ అల్లర్లు జరగడం "దురదృష్టకరమ"ని శ్రీ చావన్ అన్నారు తమ పాత్ర, బాధ్యతలను ప్రభుత్వం పరిశీలించాలని ముస్లింలు భావించడం న్యాయసమ్మతమేనని ఆయన అన్నారు.

అల్ప సంఖ్యాక వర్గాలవారికి మరింత రక్షణ ఇవ్వాలని ఆయన అన్నారు.

దేశంలో మతపరమైన రాజకీయాలు వుండడాన్ని శ్రీ చావన్ గర్హించారు.

కొంతమంది పార్లమెంటు సభ్యులతో కలసి తాను మీరట్ పరిస్థితిని పరిశీలించానని, అల్లరి ముస్లింలు భయభ్రాంతులై వున్నారని ప్రొఫెసర్ హారిస్ ముఖర్జీ అన్నారు.

ప్రభుత్వం ఆత్మ విమర్శకు బదులు షేక్ అబ్దుల్లాను నిందించే ధోరణి అవలంబించడాన్ని తాను అర్థం చేసుకోనలేక పోతున్నానని ఆయన అన్నారు

ఈ సలహాలను పట్ల ప్రభుత్వం చాలా అసంతృప్తి కరంగా వున్నదని శ్రీ చావన్ చెప్పారు.

మతకల్లోలాలకు షేక్ అబ్దుల్లా బాధ్యుడని తాను చెప్పలేదని, అయితే ఆయన ప్రకటనలు కొన్ని అభ్యంతరకరంగా వున్నవని మాత్రమే తాను చెప్పానని హోం మంత్రి అన్నారు.

షేక్ అబ్దుల్లా సమస్యను గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి తన కొక లేఖ వ్రాశారని శ్రీ చావన్ చెప్పారు.

మీరట్ అల్లర్లలో 18 మంది మరణించారని, 88 మంది గాయపడినారని హోం మంత్రి వివరించారు. 50 మంది పోలీసులు కూడా గాయపడినట్లు ఆయన తెలియజేశారు. ఈ అల్లర్లలో మరణించిన వారిలో ఎక్కువ మంది ముస్లింలేనని శ్రీ చావన్ చెప్పారు.

పెత్తందారు "ధూమ నిషేధం"

పిల్లలు పొగ త్రాగడంపై మహారాష్ట్రలో నిషేధం పెట్టా

తీవ్ర రూపం ధరించిన యు.పి. సంక్షోభం

లక్నో, ఫిబ్రవరి 22— యు. పి. లో కాంగ్రేసేతర ప్రభుత్వం పతనం కాకుండా నివారించడానికి కమ్యూనిస్టు, స్వతంత్ర, రిపబ్లికన్, పి. ఎస్ పి. భారతీయ క్రాంతిదళ్, ఇండిపెండెంట్ నాయకులు నేడు చేసిన ప్రయత్నం విఫలమయింది.

శ్రీ ఆర్. సి. విజయ్‌ను నాయకునిగా ఎన్నుకొంటూ జరపవలసిన సంఘటిత సమావేశం విన్న గైకొన్న తర్వాత ఈ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తీర్మానం ఆమోదించారు. ఆ సభకు అధ్యక్షత్వాన్ని ఇవ్వవలసిందని జనసంఘాన్ని అభ్యర్థించారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి సూచించిన ప్రత్యామ్నాయ పథకాన్ని ఆమోదించాలని శ్రీ పంతీ పేర్కొనగా తిరిగి నాయకునిగా ఎన్నుకోవాలని వారు కోరారు.

ఈ పార్టీల ప్రతినిధులు నేడు ఉప ముఖ్యమంత్రి శ్రీ రామ్‌ప్రకాశ్ (జనసంఘం)ను కలుసుకొని తమ ప్రతిపాదనను ఆమోదించవలసిందని కోరారు.

అయితే శ్రీ రామ్‌ప్రకాశ్ ఈ ప్రతిపాదనకు సమ్మతించలేదు.

రాష్ట్రపతికి గవర్నర్ నివేదిక

లక్నో, ఫిబ్రవరి 22— రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఇత్తర్‌ప్రదేశ్ గవర్నరు డా॥ బజవాడ గోపాలరెడ్డి రాష్ట్రపతికి నివేదికను పంపినట్లు తెలుస్తున్నది.

గవర్నరు కాంగ్రెస్ నాయకులు సి. ఎస్ భర్మగారి నివేదికను స్వయంగా తీసుకొని ఢిల్లీ వెళ్ళారు.

గవర్నరు నేడు కాంగ్రెసుతో సహా వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సంప్రతింపులు జరిపారు.

ఒకటి రెండు రోజులలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకై గవర్నరు తుది నిర్ణయం గైకొనవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

అపెక్షితులు తమకు మెజారిటీ వుందంటే తమకువుందని కాంగ్రెసు, సంయుక్త విధాయక్‌దళ్ రెండు అంటున్నాయి.

భారతీయ క్రాంతిదళ్ తీర్మానాలు

లక్నో, ఫిబ్రవరి 22— భారతీయ క్రాంతిదళ్ సంయుక్త విధాయకదళిలో జరగబోగేది లేదని శ్రీ చరణ్‌సింగ్ సూచించిన దళపూర్వ పథకానికి తగిన సర్దుబాటు లభించిన అనంతరం తేలాలని, భారతీయ క్రాంతిదళ్ కార్యవర్గం, లెజిస్లేచరు పార్టీ సంయుక్త సమావేశం నేడు జరిగింది.

దళపూర్వ పథకానికి తగిన సమర్థనం రాకపోతే భారతీయ క్రాంతిదళ్ సంయుక్త విధాయక్ దళినుండి తొలగవచ్చు.

శ్రీ ఆర్. వి. విజయ్ నాయకునిగా ఎన్నుకోవడ మనకు సమ్మతం కాదని భారతీయ క్రాంతిదళ్ కార్యవర్గం ప్రకటించారు.

రాష్ట్రపతిచే సంగీత నాటక అకాడెమీ అవార్డుల ప్రదానం

కూచిపూడి నాట్యంలో శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— ప్రసిద్ధ అరవై నలుగురు. అభిరుచులకు, అకాంక్షలకు రూపురేఖలు దిద్ది, వారిని సిద్ధాంతంతులను చేయడంలో ఎటువంటివైన సంగీత నాటక అకాడెమీ అవార్డులను ప్రదానం చేశారు. లలిత కళాకారులకు రాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్ ఈ విజ్ఞప్తి చేశారు.

జాతీయ సమైక్య, ఐక్యం ప్రచారం కళాకారుల ఉద్యోగ కర్తవ్యమని రాష్ట్రపతి పేర్కొనారు.

అంతకుముందు రాష్ట్రపతి ఫెలోషిప్స్, అవార్డులు పొందిన 20 మంది కళాకారులను రాష్ట్రపతి అభినందించారు. సంగీత, నృత్య, నాటక రంగాలలో విశేష ప్రతిభ చూపిన్న ప్రముఖులను ఈ గౌరవం వరించి అభినందించ.

శ్రీయుతులు వేదాంతం సత్యనారాయణ శర్మ, (కూచిపూడి నాట్యం), బడే ఘులాం అలీఖాన్ (హిందూస్థానీ గాత్రం), ఖుషేరు మ్రహ్మణ్యఅయ్యర్ (కర్ణాటక సంగీతం), శ్రీమతి పద్మజీడేవి అరుంధతి (భరత నాట్యం) అనియులను ఫెలోషిప్పు ప్రదానం జరిగింది.

బాలసుబ్రహ్మణ్యశాస్త్రి (భామకలాపం నృత్యం), కె. కృష్ణమూర్తి (ప్రభాకరి), ఎస్. వి. సహస్రనామం (కర్ణాటక సంగీతం), వెంకటరావు (కర్ణాటక గాత్ర సంగీతం), కె. ఎస్. పరకలమయ్య (కర్ణాటక వాద్య సంగీతం) అనియులకు అకాడెమీ అవార్డులు లభించాయి

కచ్ అవార్డుల నిరసనగా "అహమ్మదాబాద్ బంద్"

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 22— వచ్చే 28 వ తేదీన కచ్ ప్రజ్ఞునర్ అవార్డుకు పిలిచినగా "అహమ్మదాబాద్ బంద్"ను నేడు పాటించ నిర్ణయించి కచ్ సమితి విజ్ఞప్తి చేసింది.

ప్రజాసేవల ప్రతినిధులతో ఈ సమితి ఏర్పడింది.

కచ్ అవార్డు వ్యతిరేకదినం

వచ్చేనెల 11వ తేదీన జరపాలని ఎస్. ఎస్. పి. పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— వచ్చే మార్చి 11 వ తేదిన కచ్ అవార్డు వ్యతిరేక దినం జరపవలసిందిగా సంయుక్త సోషలిస్టు పార్టీ పార్లమెంటు విభాగం నేడు పలువిధాలకు ఆదేశించింది

ఇదివరకు పార్టీలతో సంప్రతించి రాజీ అవ్వకుండా యాత్రను నిర్వహించడానికి సూచనలను పార్టీలు ఎక్కడ యాత్రలు జరగవచ్చు.

కచ్ అవార్డును పార్లమెంటు సమ్మతిని పొందడానికి ప్రభుత్వం ప్రయత్నించిన ఎడలో అది ఎర్రగా తీవ్రంగా ప్రజల టంటాలకు సంయుక్త సోషలిస్టుపార్టి పార్లమెంటరీ విభాగం ఉద్యమించింది.

మనకు చెందిన భూభాగంలో ఏ ప్రాంతాన్ని అయినప్పటికీ ఇచ్చివేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలని కూడా ఎస్. ఎస్. పి. అభిప్రాయపడింది.

కేరళలో పరిపాలనం అస్తవ్యస్తం అయ్యిందని జాతీయంగానే ఉద్యోగ రాష్ట్రపతి పాలన లేదని ఫిబ్రవరి 22వ తేదీన కేంద్ర హోం మంత్రి ఇందిరాగాంధీ తెలియజేశారు

"నేను కుటుంబ నియంత్రణ విధానానికి వ్యతిరేకంగా మాట్లాడిన మాట అసత్యం"

—కౌన్సిల్‌లో విద్యామంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23 — ఇటీవల తిరువతిలో జరిగిన ఒక సభలో ప్రభుత్వ కుటుంబ నియంత్రణ విధానానికి వ్యతిరేకంగా ప్రసంగించినట్లు వచ్చిన వార్తలు అసత్యమైనవని విద్యామంత్రి శ్రీ టి. రామారావు స్పష్టం చేశారు.

కౌన్సిల్ మంత్రిలో బడ్జెట్‌పై ప్రసంగిస్తూ రాష్ట్రంలోని, కేంద్రంలోని మంత్రులుగా వున్నవారు కూడా విధిగా మాట్లాడుతూ వున్నారని శ్రీ రాఘవరెడ్డి ప్రస్తావించారు.

కుటుంబ నియంత్రణకు వ్యతిరేకంగా తిరువతిలో విద్యామంత్రి మాట్లాడారనే ప్రస్తావన వచ్చినప్పుడు శ్రీ రాఘవులు తీర్మానం తెచ్చారేమోనని ఈ వార్త అసత్యమైనదిగా ప్రకటించారు.

కుటుంబ నియంత్రణను అంగీకరించిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలనుని కేంద్రం చేసిన ప్రకటనను శ్రీ రాఘవరెడ్డి విమర్శించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ టి. రామారావు ప్రసంగిస్తూ అంతర్గత కలహాలతో మంత్రుల మధ్య జరుగుతున్న తుమ్ములాటవల్ల అధికారులు సతమతమవుతున్నారని విమర్శించారు.

న్యాయశాఖలో ఇటీవలివరకు ఉన్న కార్యదర్శిగా వున్న హైకోర్టు అధికారి ఒకరిని అకస్మాత్తుగా హైకోర్టుకు పంపించి, అక్కడ ఆయన సస్పెండ్ కావడానికి ఒక మంత్రి ప్రయత్నం చేశారు శ్రీ రామారావు ఆరోపించారు.

ఆయనవల్ల ఏదైనా తప్పు జరిగివుంటే క్షమించవచ్చుకదా. ఈ సంఘటన జరిగిన తీరు పరిస్థితులు మాత్రం అనుమానాస్పదంగా వున్నవని ఆయన అన్నారు.

అసెంబ్లీకి పాల్గొనకపోవడమని కూడా సభలో ఏమన్నారు గుర్తైన ఒక ఉన్నతాధికారికి ప్రభుత్వంలో అత్యున్నతపదవిని ఇవ్వడం లేదు బాధ్యతను శ్రీ రామారావు వహించి చేశారు.

కాగా ప్రస్తావించిన ఉదంతాన్ని విచారించడానికి అసెంబ్లీ కూడా సత్యంతో కూడా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ రామారావు కోరారు.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమలు ఏవి చేసే తీరు పరిశీలించడానికి కూడా మరొక సంఘాన్ని నియమించాలని ఈ రెండు సంఘాల నివేదికలు కౌన్సిలుమందికి సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి ప్రసంగం జరిగివున్న తన పోర్టుఫోలియోలను ఇతరులకు ఇవ్వాలనిమంది మంత్రులకు ఎక్కువ పని వున్నట్టు కనబడటంలేదని శ్రీ కూర్మా రావ్యాలు అన్నారు.

ఇగేషన్ డెవెలప్‌మెంటుపనిలేని నెలకొల్పాలన్న భూమి అభివృద్ధి పన్ను ఎట్లాగైనా ఎంత ఎక్కువగా అమలు జరపాలని శ్రీ రమా తమరెడ్డి (కాంగ్రెసు) సూచించారు.

ఉపాధ్యాయ సభ్యుడు శ్రీ డి. సుబ్రహ్మణ్యం రిటైర్మెంటు వయస్సును 55 సంవత్సరాలకు పెంచాలని కోరారు.

వెనుకబడిన ప్రాంతాలలో వృద్ధాప్యపు పెన్షన్లను ఉదారంగా మంజూరు చేయాలని శ్రీ రామయ్య (కాంగ్రెసు) కోరారు.

కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి మండలాలు, జిల్లా సరిహద్దులు చేసిన పనిచేసే మళ్ళీ చేస్తూ, కాస్తం చేస్తున్నవని శ్రీముక్తా రెడ్డి అన్నారు.

శ్రీ ఎం. కోటారెడ్డి (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, బడ్జెట్‌లో ఉపరి విద్యకు అవకాశాలు కల్పించనందుకు హర్షం ప్రకటించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

తీర్మానానికి రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని నేడు రాజ్యసభ 90-4 ఓట్లతో ఆమోదించింది.

ఎస్. ఎస్. పి. సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు.

అల్జీరియా నాయకుల హత్యకు విఫలయత్నం

అల్జీర్స్ రేడియో ప్రకటన

అల్జీర్స్, ఫిబ్రవరి 22— అల్జీరియా నాయకులను హత్య చేయడానికి ప్రయత్నించిన ఒక హంతకుల ముఠా ప్రయత్నాలను నిష్ఫలం చేసినట్లు అల్జీర్స్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

అధికార భాషా తీర్మానం

ఒత్తిడిదృష్ట్యా సవరించినట్లు శ్రీమతి యశోదారెడ్డి ఆరోపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— నేడు రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చ సందర్భంలో శ్రీమతి యశోదారెడ్డి మాట్లాడుతూ అధికార భాషాతీర్మానాన్ని "రాజకీయ ఒత్తిడి"దృష్ట్యా సవరించినట్లు ఆరోపించారు.

భాషా తీర్మానాన్ని ఇప్పుడైనా పునఃపరిశీలించాలని అమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అయితే ఈ ఆరోపణను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఖండించారు. రాజకీయ ఒత్తిడికి లొంగి తీర్మానాన్ని సవరించడం జరగలేదని అమె స్పష్టపరచారు.

భాషా సమస్యపై ముఖ్యమంత్రుల సమావేశం

బెంగుళూరు, ఫిబ్రవరి 22— భాషా సమస్యను పరిశీలించడానికి నెలనే ముఖ్యమంత్రులసమావేశం ఏర్పాటు చేయవలసిందని కాని కేంద్రాన్ని కోరినట్లు ప్రదూదు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కరుణానిధి తెలిపారు.

ఉత్తరాదిని కూడా త్రి భాషా సూత్రాన్ని అమలుజరపాలని కాని కేంద్రానికి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు సంస్థ పటిష్ఠతకు చర్యలు

వచ్చే 24 వ తేదిన జరిగే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శుల సభలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— వివిధ స్థాయిలలో కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయడానికి ఉపయుక్తమైన పథకం గురించి వచ్చే 24 వ తేదిన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షి, కార్యదర్శుల సమావేశంలో చర్చిస్తారు.

గ్రామీణ ప్రాంతంలో కాంగ్రెసు కార్యకర్తల కార్యకలాపాలను గురించి. ఇదే గేషన్, వ్యవసాయ ప్రాతినిధులలో కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొనడం గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు. ఇందు వలన రేపటిరోజే సమావేశంలో కార్యక్రమాన్ని రూపొందించడం జరుగగలదు.

రాష్ట్ర, పథకు జరిగే ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించినవారి జాబితాను కూడా ఢిల్లీసమావేశాలకు తీసుకువచ్చారని కాంగ్రెసు కార్యకర్త శ్రీ పాటిల్ ఆర్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను కోరారు.

హైదరాబాదులో త్వరలో రొట్టెల ఉత్పత్తి కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— రొట్టెల ఉత్పత్తికి చిన్న ఫ్యాక్టరీలను ప్రారంభించడానికి కమ్యూనిస్టు కొవరేటివ్ స్టోర్స్ ఇచ్చిన ఆర్థిక సహాయం చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిన సర్క్యులర్‌లో కేంద్ర ప్రభుత్వం కమ్యూనిస్టు కొవరేటివ్ స్టోర్స్, రొట్టెలను ఉత్పత్తిచేసి, వినియోగదారులకు చౌకధరలకు అమ్మవచ్చునని వివరించారు.

ఆర్థిక సదుపాయంగల చిన్న రొట్టెల ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ఒక సమాన పథకాన్ని నూడం చింది.

రెండు లక్షల రూపాయల పెట్టుబడితో ఒక రొట్టెల ఫ్యాక్టరీని స్థాపించి, సంవత్సరానికి 24 వేల రూపాయల లాభం ఆర్జించవచ్చునట.

ఇది ఇలా వుండగా మోడ్రన్ బేకరీస్ అనే ప్రభుత్వ రంగంలోని సంస్థ ఒకటి హైదరాబాదు, కొచ్చిలో రొట్టె అడ్డు నాణ్యత ఆటోమేటిక్ బేకరీలను నెలకొల్పింది.

త్వరలో హైదరాబాద్, కానూరు, పండితపురంలలో మరికొన్ని ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పుతారట.

హిందూపురంలో ప్రసన్న వేంకట రమణస్వామి బహ్మరథోత్సవం

హిందూపురం, ఫిబ్రవరి 22— స్థానిక ప్రసన్న వేంకటరమణస్వామి బ్రహ్మరథోత్సవం ఇటీవల జరిగింది. వెంగళాపురం నుండి వచ్చిన ఉత్సవమూర్తులు శ్రీ వేంకటాచలం పంపిణీ పంపిణీ కావడాలు. స్థానిక పోలీసు పట్కారీ ఇన్స్పెక్టరు శ్రీ గోపాల కృష్ణ, టౌన్ ఎస్ ఐ ఇన్స్పెక్టరు శ్రీ హరిప్రసాద్, తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు కొనసాగారు. అనంతపురం నుంచి అదనంగా రిజర్వ్ పోలీసులను కూడా రప్పించారు. పురవాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ లక్ష్మీనారాయణయ్య పాలనా పేర చేశారు.

కడపజిల్లా ఉపాధ్యాయ పరిషత్తు సమావేశం

కడప, ఫిబ్రవరి 23— జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు అత్యవసర కార్యవర్గ సమావేశం శ్రీ ఎస్. పి. వారపరెడ్డి అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగినది. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. బుచ్చంగారావు ఉద్యమం పరిస్థితులపై తమ నిర్ణయాలు ఆశేషాలను వివరించారు.

కేంద్ర సిబ్బందితో సమానమైన డి.ఎ.ను రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇవ్వవలసిన, లేకుండా పెద్ద ఎత్తున సమ్మెకు ఉద్యమం నడుపవలసి రావచ్చునని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీశైలంలో శివరాత్రి ప్రత్యేక కార్యక్రమాలు

కర్నూలు, ఫిబ్రవరి 23— మహాశివరాత్రి ఉత్సవం సందర్భంగా శ్రీ శైలంలో 25 నుంచి 27వ తేది వరకు కేంద్ర ప్రభుత్వం రేడియో, సమాచారశాఖ ఎదార ఏర్పాటు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఫీల్ పబ్లిసిటి అధికారి శ్రీ ఎన్. మన్నారావు తెలియ చేశారు.

ఈ కార్యక్రమాల ప్రకారం ప్రతిరోజు సాయం ప్రదర్శనలు వుంటాయి. అన్ కాక ఎ. బెస్టు బృందం డ్యూరకథలు. కె. శివ రామశర్మ బృందం హరికథ చదివారు. శ్రీ అంకా సంగీతసుబ్బయ్యశాస్త్రి హరికథా సంకీర్తనలు వుంటాయి.

కాంగ్రెసు హయాంలోకంటె డి.ఎం.కె. పాలనలో వారిక్రమిక వేతనాలు తక్కువగా వున్నవని

ఫిబ్రవరి 21 వ తేదిన కానిపించారిలో న్యాయ మంత్రి ప్రకటించినట్టు మద్రాసు వార్త.

పూరి-హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

గాయపడినవారిసంఖ్య 17 కు పెరుగుదల

కటక్, ఫిబ్రవరి 22— ఆగ్నేయ రైల్వేలో పూరి-హౌరా ఎక్స్‌ప్రెస్, ఒక గూడ్స్ బండికి రాసుకొనిపోగా 17 మందికి గాయాలు తగిలినట్టు వారిలో అయిదుగురికి తీవ్రమయిన గాయాలు తగిలినట్టు ఇక్కడికి చేరిన తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది.

ఈ దుర్ఘటన పరిణామంగా ఎక్స్ ప్రెస్ పెట్టెలు వాటిగు పట్టాలు తప్పినవి.

పంజాబ్ ఉభయ సభలలో గవర్నరు ప్రసంగం

ప్రతిపక్షాల బహిష్కరణ

చండీగఢ్, ఫిబ్రవరి 22— పంజాబ్ ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నరు ప్రసంగాన్ని నేడు బహిష్కరించిన ప్రతిపక్షం బహిష్కరించింది.

సంయుక్త బోధనిస్టు పార్టీకి చెందిన సభ్యుడు శ్రీ బలదేవ్ సింగ్ మొత్తం కొద్ది సమయాలపేపు సభలో వుండి గవర్నరు ఇంగ్లీషు ప్రసంగాన్నివిని సభనుంచి వెళ్ళిపోయారు. ఆయన గవర్నరుని హిందీలో లేదా పంజాబీలో ప్రసంగించవలసిందిగా కోరి సభనుంచి వెళ్ళిపోయారు.

"చీఫ్ విప్ ఆరోపణల సభలో ప్రశ్నలు అడగవచ్చు"

స్పీకర్ సుబ్బారెడ్డి రూలింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 22— ప్రభుత్వం చీఫ్ విప్‌కు కూడా సభలో ప్రశ్న అడగడానికి ఒక సభ్యుడికివుండే హక్కు వుంటుందని స్పీకరు శ్రీ టి. సి. సుబ్బారెడ్డి నేడు తెలియజేశారు.

ప్రభుత్వంలో భాగమైన చీఫ్‌విప్ ప్రశ్నలు అడగవచ్చునా అని కాంగ్రెసు సభ్యుడు పి. వి. కేశవరావు లేవనెత్తిన ఒ. పాయింటు అస్, అర్డరుపై అయన పై విధంగా చెప్పారు.

గోదావరి నదిమీద నిర్మాణమవ్వబోయే మంచిపీట వద్దనుండి ఎత్తకొనే కుడికాలువ ప్రశ్నను చీఫ్ విప్ శ్రీ వాగి పార్థసారథి సారథి రాజా అడగినందుకు ఈ పాయింటు అస్ అర్డరును లేవనెత్తడం జరిగింది.

ఎణ్డాకాలాల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, చీఫ్ విప్ ప్రశ్నలు అడగవచ్చునని అంటూ శ్రీ కేశవరావు పాయింటు అస్ అర్డరును సమాధానం చెప్పగా, స్పీకర్ "పాయింటు అస్ అర్డర్ విషయమై నిర్ణయం వెలువరించింది, మంత్రి కొడాలి శ్రీ రెడ్డిగా అన్నారు.

"మార్క్సిస్టులపై ఆరోపణల దర్యాప్తుకు సిద్ధమే"

అసెంబ్లీలో శ్రీ టి. నాగిరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22— ఎవరితో సంబంధంలేకుండా స్వతంత్రమైన దర్యాప్తు తప్పకుండా తమ పార్టీవారు గ్రామాలలో కల్లోలాలు సృష్టిస్తున్నారనే కాంగ్రెసు సభ్యులు ఆరోపణలు దృష్టిపై తీసుకొనవలసిన తీవ్రమైన ఆరోపణలు దర్యాప్తు చేయడానికి తాను సిద్ధంగా వున్నానని అసెంబ్లీలో మార్క్సిస్టు గ్రూపు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడు ప్రకటించారు.

నేడు అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంలో కాంగ్రెసు సభ్యులు ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు ప్రభుత్వం ఖండించి, ఈ విషయమై దర్యాప్తు జరపవలసిందిగా కోరారు.

శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ ఎ. రాజారెడ్డి, శ్రీ ఎ. రామదేవరావు మొదలైన కాంగ్రెసు సభ్యులు ఈ ఆరోపణలు చేశారు.

ఈ ఆరోపణలు ఖండిస్తూ మార్క్సిస్టు సభ్యులు శ్రీ కొత్తపల్లి జగన్నాథరావు, శ్రీ ఎ. రాజేశ్వరరావు, శ్రీ ఎ. రాజారెడ్డి, శ్రీ ఎ. రామదేవరావు, శ్రీ ఎ. రామదేవరావు, శ్రీ ఎ. రామదేవరావు

కమ్యూనిస్టేతర దేశాలతో సహకారం

రుమేనియా నాయకుని సూచన

ప్రాగ్, ఫిబ్రవరి 23 — నాన్-కమ్యూనిస్టు ప్రభుత్వాలతో కమ్యూనిస్టు దేశాల సహకారం మరింత పెరగాలని విన్న ఇక్కడ జరిగిన చెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ 20 వ వార్షికోత్సవం సందర్భంలో రుమేనియా నాయకుడు గెయోర్గి డేజ్ సూచించారు.

చెకోస్లోవేకియా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి డ్యూబెక్, పోలిటో బ్యూరో సభ్యుడు శ్రీ బ్రెజెనే వీ, పోలిటోబ్యూరో కార్యదర్శి గోట్వాల్డ్, తూర్పు జర్మనీ అధినేత వాల్టర్ ఉల్బ్రిచ్ట్ గొరవాన్ చెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో పైవిధంగా చెప్పారు.

బుడాపెస్టులో జరగనున్న అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ సంప్రతింపుల సమావేశానికి ముందుగా ఈ అయిదు దేశాల కమ్యూనిస్టు నాయకుల చర్చలకు ఈ సమావేశం అవకాశం కల్పించినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

యూరప్ భద్రత కోసం అన్ని దేశాల మధ్య సహకారం అవసరమని రుమేనియా నాయకుడు అన్నారు.

మెకాంగ్ డెల్టా రాజధానిపై వియత్నాంగ్ గెరిల్లాల దాడి

సైగాన్‌పైకి 20 వేలమంది కమ్యూనిస్టులు వస్తున్నట్టు అమెరికా సైనిక ప్రతినిధి ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 23 — వియత్నాంగ్ గెరిలాలు నేటి తెల్లవారుఝామున మెకాంగ్ డెలా రాజధాని కాన్‌థోపై దాడిచేసినట్టు ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్‌కు నైఋతి దిశగా 80 మైళ్ళ దూరంలో వున్న కాన్‌థోలో మధ్యాహ్నకాలంపై వారు ప్రధానంగా దాడిచేసినట్టు తెలుస్తున్నది. ఈ దాడికి గెరిల్లాలు 30, 16 మిషన్ గన్లు మోర్టారు ఫిరంగులు వినియోగించారు. దక్షిణ వియత్నాం చేనలకు వ్యవస్థ నష్టాలు సంభవించినవని, తొమ్మిది భవనాలు ధ్వంసమైనవని ఆ ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్ సమీపంలోని హూలాన్ రాడార్ కేంద్రంపై వియత్నాంగ్ పలాలు అనుపాస్లు కొట్టాలు జరిపాయి

సైగాన్‌కు దక్షిణంగా ఏడు మైళ్ళ దూరంలో వున్న బిన్హ్‌చాన్ ఎయిర్‌పోర్టు సమీపంపై కూడా గెరిలాలు నేటి తెల్లవారుఝామున పెద్ద ఎత్తున దాడి జరిపారు.

సైగాన్‌పై దాడికి ఉత్తర వియత్నాం సన్నాహాలు

సైగాన్ ప్రజలకు ఉత్తర వియత్నాం హెచ్చరికలు. గెరిలాల దాడులు 20 వేల మంది వస్తున్నట్టు కొనవచ్చింది ఈ వారంలో సైగాన్‌లో పెద్ద పోరాటం జరిగేలదని చెప్పుకుంటున్నారు.

కడచిన వారంలో జరిగిన పోరాటంలో 543 మంది అమెరికన్ సైనికులు మరణించారని, దాంతో 1961 జనవరి ఒకటినుంచి యుద్ధంలో మరణించిన అమెరికన్ల సంఖ్య 18,239 కి పెరిగిందని అమెరికన్ ప్రతినిధి చెప్పారు.

జనవరి 30వ తేదిన గెరిల్లాలు ఎదురుదాడులు ప్రారంభించి ప్రస్తుతం 1,00 మంది అమెరికన్లను, 07,510 మంది గెరిల్లాలు మరణించినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

వియత్నాంగ్ గెరిల్లాలు అమెరికా, దక్షిణ వియత్నాం సైనిక స్థావరాలపై ఇటీవల సైగాన్ నగరంలో ప్రవేశించి నాశనం కొనవి. అమెరికా ప్రతినిధి చెప్పారు.

శాంతి చర్చలకు హనోయ్ షరతులు

లండన్, ఫిబ్రవరి 23 — ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులను నిలిపివేస్తున్నట్టు అమెరికా ప్రకటించినప్పటికీ చర్చలకు సిద్ధం కాగలమని హనోయి స్పష్టం చేసినదని గార్డియన్ పత్రిక నేడు పేర్కొంది.

గార్డియన్ పంపిన కేబుల్‌కు సమాధానంగా హనోయిపై సమాచారాన్ని ఎంపిక చేసి గార్డియన్ తెలియజేసింది.

ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి గుయెన్ డుయ్ ట్రిన్ చేసిన ప్రకటనను వివరించవలసిందిగా గార్డియన్ కోరింది.

25 అమెరికన్ విమానాల ధ్వంసం

సైగాన్ సమీపంలోని టాన్ సన్ నూట్ వైమానిక స్థావరంపై ఇటీవల గెరిల్లాలు దాడిచేసినప్పుడు 200 మంది శత్రు సైనికులు మరణించారని, 25 విమానాలు ధ్వంసమైనవని పీకింగ్ రేడియో విన్న వెల్లడించింది.

హ్యూ నగరంలో కూడా అమెరికాకు భారీ నష్టాలు సంభవించినట్టు ఆ రేడియో పేర్కొన్నది.

ఉథాంట్‌తో పార్థసారథి చర్చలు

న్యూయార్క్, ఫిబ్రవరి 23 — సమితిలోని భారత ప్రతినిధి శ్రీ కె. పార్థసారథి మన్న ఇక్కడి సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంటను కలుసుకొని వియత్నాం సమస్యను గురించి చర్చించారు.

వియత్నాం సమస్యపై ఉ థాంట్ ఇటీవలనే న్యూఢిల్లీ, మాస్కో, లండన్, జెనీవా నగరాలలో చర్చలు జరిపిన తర్వాత మొన్న వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌తో చర్చలు జరిపారు.

అయా రాజధానులతో జరిపిన చర్చలపై శనివారంనాడు ఉ థాంట్ సమగ్రమైన ప్రకటన చేయగలరని అనుకుంటున్నారు.

హవానాలో దిగిన అమెరికా విమానం

ఒకయువకుడు పైలట్‌ను బెదరించిన కారణంగా

హవానా, ఫిబ్రవరి 23 — అమెరికా వైమానిక సంస్థకు చెందిన ఒక ప్రయాణీకుల విమానాన్ని అందులో ఏయిడ్జున, ఒక ప్రయాణీకుడు పైలట్‌ను తుపాకితో బెదరించి అది హవానాలో దిగేటట్టు చేశాడు. అన్యక్తి దక్షిణ అమెరికాకు చెందినవాడని క్యూబా అధికారులు మిన్న రాత్రి పేర్కొన్నారు.

అతని పేరు లారెన్స్ రాబర్ట్ అని, ఫ్లోరిడాలోని సెయింట్ పీటర్‌బర్గుకు చెందినవాడని క్యూబా రేడియో ప్రకటించింది. అతని వయస్సు 25 సంవత్సరాలు.

విల్సన్ పేరుతో చికాగో నుంచి మియామికి ఆ వ్యక్తి టికెట్టు కొన్నాడు. అతను న్యూఆర్లీ రాజధాని యాత్రయాన్ని కోరాడని, ఈ విషయం పరిశీలనలో కలదనికూడా రేడియో వెల్లడించింది. ఆ విమానంలో 132 మంది ప్రయాణీకులు వున్నారు.

కచ్ తీర్పులో కొన్ని విశేషాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — కచ్ వివాదంపై అంతర్జాతీయ న్యాయ న్యాయస్థానం చెప్పిన తీర్పులో కొలంబియా వారికి లభించిన అడ్జ్ వర్గాలవారు కచ్ అవార్డులో గల కొన్ని ముఖ్య విశేషాలను పేర్కొన్నారు.

ఉదాహరణకు సర్దార్ పోస్టు, విగోకోట, బియారా, పొయింట్ 84 పై పాకిస్తాన్ దాడులు భారత భూభాగంపై అతిక్రమణలుగా పేర్కొనడం జరిగింది.

1965 లో తీవ్రపోరాటానికి కేంద్రాలయిన ఈ ప్రాంతాలన్నీ ఇండియాకు చెందినవిగా నేడు ప్రమాణీకరించడం జరిగింది.

ఈ నాలుగు కేంద్రాలను భారతదేశానికి అప్పగించడం ద్వారా, ఇవి భారతభూభాగాలని, వాటిని ఏ పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్ర దురాక్రమణ చర్య అనే ఇండియా వాదం సరి అయినదేనని తీర్పులో స్పష్టం చేశారు.

ఇండియా వాదనను సమర్థిస్తూ శ్రీ అలెన్ జెన్కిన్స్ వాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — కచ్ వివాదంపై ఇండియా ఉదహరించిన అంశాలు ఆధారాలు గుర్తించిన సరిహద్దులు, అధికారయితమైన న్యాయపరిధి చూపించిన హద్దులకు అనుగుణంగా వుండిన కచ్ ట్రిబ్యునల్ తీర్పును శ్రీ అలెన్ జెన్కిన్స్ తమ దస్తావేజులో తిరస్కరించారు.

ఇరుపక్షాల దేశాలు గుర్తించిన సరిహద్దులలో మార్పులు తీసుకొనడం అన్యాయమని అయన అభిప్రాయం ప్రకటించారు.

సింహళం పత్రికల సూచన

కొలంబో, ఫిబ్రవరి 23 — కచ్ అవార్డును ఇండియా, పాకిస్తాన్‌లు తమకు అనువైనదిగా అవశ్యకరం కలదని కొలంబో వార్తా పత్రికలు పేర్కొన్న సంపాదకీయాలు వ్రాసినవి.

సమాజ ప్రచారంగల ఒక దినపత్రిక ఇలా వ్రాసింది.

ట్రిబ్యునల్ తీర్పు రెండు దేశాలకు ఆమోదయోగ్యమైనదే వున్నది. అయితే అయా దేశాల అభ్యర్థనలు ఏమైనప్పటికీ రాజీ అనేకచ్ వివాదంలో అంతర్జాతీయ ట్రిబ్యునల్ తీర్పును తప్పకుండా పాటించాలనే రెండు దేశాలు అంగీకరించినవి. అందువల్ల రెండు దేశాలు ఆ తీర్పును అమలు జరిపాలి."

ప్రధాని ఇందిరా గాంధీకి అయూబ్ ఖాన్ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — ఇండియా లోని పాకిస్తాన్ హైకమిషనర్ అర్దన్ హుస్సేన్ నిన్న సాయంత్రం ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ సందేశాన్ని ప్రధాని ఇందిరా గాంధీకి అందజేశారు.

కచ్ అవార్డును "పూర్తిగా, శాంతియుతంగా అమలు జరపగలమన్న ఆశాభావాన్ని ఆ సందేశంలో పాకిస్తాన్ ప్రెసిడెంట్ వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

దక్షిణాఫ్రికా జాత్యహంకారానికి చెంపపెట్టు

ప్రపంచ వాణిజ్య సభలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — ప్రపంచ వాణిజ్యం, అభివృద్ధి మహాసభలో దక్షిణాఫ్రికా ప్రతినిధి మన్న ప్రసంగించడానికి లేవడంతో, దక్షిణాఫ్రికా జాత్యహంకార విధానాలకు విరుద్ధంగా సభ్యులు వాక్‌అవుట్ చేశారు.

జమైకా ఐక్యరాజ్యసమితి చర్చలలోనే ప్రప్రథమంగా నిరసన తెలిపే దేశాల ప్రతినిధి, ఫోనా, కోరం లేదని చేసిన సవాలుకు సమాధానం లభించింది. దానితో సభ 15 నిమిషాలపాటు వాయిదా పడింది.

అన్నిటికు అధ్యక్ష స్థానంలోవున్న ఫిలిప్పీన్ ప్రతినిధి దీనిని సభకు సంబంధించిన "దాహకరమైన క్షణము"ని వర్ణించారు.

ప్రభుత్వం ఆస్తి దొంగిలించినవారికి కఠిన శిక్ష

శిక్షాస్మృతిని సవరించాలని లా కమిషన్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 — ప్రభుత్వం ఆస్తిని దొంగిలించిన నేరానికి కఠిన శిక్షను విధించడానికి వీలు కల్పిస్తూ భారతీయ శిక్షాస్మృతిని సవరించాలని లా కమిషన్ సూచించింది.

ఏడు సంవత్సరాల జైలు జరిమానా వుండాలని సూచించడం జరిగింది.

పన్ను రాజ్యసభకు సమర్పించిన లా కమిషన్ 29వ నివేదికలో చేసిన సూచనలలో ఈ ప్రతిపాదన కలదు.

బిహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డెమొక్రాటిక్ సోషలిస్టు ఫ్రంట్ ఏర్పాటు

పాట్నా, ఫిబ్రవరి 23 — బిహార్ అసెంబ్లీలోని పదిమంది కాంగ్రెసు సభ్యులు మొన్న రాత్రి ఇక్కడ సమావేశమై "డెమొక్రాటిక్ సోషలిస్టు ఫ్రంట్"ను ఏర్పాటు చేశారు. ఈ ఫ్రంట్ కాంగ్రెసు పార్టీలో భాగంగానే వుంటుంది.

కోషల్‌దేవ్ ప్రభుత్వం ప్రజాస్వామ్య సోషలిస్టు పద్ధతులలో పనిచేసేందుకు ఇది కృషిచేస్తుంది.

ఈ సమావేశం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి శ్రీ కేదార్ నారాయణ్ చౌధురి నివాసగృహంలో జరిగింది.

రిజర్వు అడవుల వర్గీకరణలో లోపాలు

అసెంబ్లీలో పలువురు సభ్యుల ఆందోళన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23 —

రిజర్వు అడవులలో కొన్ని ప్రాంతాలను చేర్చుతూ ప్రభుత్వం చేసిన ప్రకటన వివరణలేకుండా వున్నదని, గ్రామస్థులు పెర్కు ఇబ్బందులకు గురిఅవుతున్నారని శాసనసభలో నేడు పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

ఈ సమస్యపై సభ్యులు ఎన్ని ప్రశ్నలు అడిగినప్పటికీ పురపాలక సంఘం, అటవీశాఖ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు తన మామూలు ధోరణిలో ఒకే రకమైన సమాధానాలు చెప్పారు.

మంత్రి సమాధానాలకు అసంతృప్తి చెందిన పలువురు సభ్యులు ఒకేసారి లేచి స్పీకర్ శ్రీ వి. సూర్యారెడ్డి తోడ్పాటు చేసుకొని, ఆంధ్రప్రదేశ్ అడవుల విధానం అసెంబ్లీ ఆమోదించినప్పుడు రిజర్వు అడవులలోని చేర్చే ప్రాంతాలను పరిశీలించడానికి అధికారులు, అనధికారులతో ఒక కమిటీ, నియమించగలమని ఇచ్చిన హామీ నాన్న మంత్రికి గుర్తుచేస్తారు.

చాలాకాలం నుంచి వున్న గ్రామాలను కూడా రిజర్వు అడవులకింద చేరుతూ తీర్పులు జారీచేశారని పలువురు సభ్యులు పేర్కొన్నారు.

శ్రీ చిట్టినాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ ప్రజల ప్రయోజనాలను హరించాలన్న దృష్టితో రిజర్వు కాని అడవులను వీటిని రిజర్వు వారేస్టులుగా మార్చలేదని తెలియజేశారు.

అటవీశాఖ మంత్రి చేసిన ప్రకటనపై శాసనసభ్యుల్ని గురించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. లక్ష్మన్న ప్రశ్నించగా, తదనంతరం చేసిన జవాబు అన్ని సందర్భాలకు వర్తిస్తుందని మంత్రి తెలియజేశారు.

చీరాల పమునలో ఎగువ వున్న వల్లూరు మండలం చుట్టూవున్న రెండు వందల ఎకరాలను రిజర్వు అడవులలో చేస్తూ ప్రకటన జారీచేశారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ఫిర్యాదు చేశారు.

కర్నూలు జిల్లా రామపురం ప్రధాన గ్రామంలో కూడా అట్టి సంఘటనలు జరిగినవని, అక్కడకు మంత్రులు కాలు స్వయంగా తీసుకొని వెళ్ళినా, ఈ సమయంలో, ప్రభుత్వం ఇప్పటివరకు ఏమి చేయలేదని స్పీకర్ శ్రీ వి. సూర్యారెడ్డి చెప్పారు.

ఈ సమస్యపై జరిగిందేమో తెలుసుకోగలని సభ్యులు కోరారు.

బెంగాలీల పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్

"భారతీయ లీ కేదళ్" పేరుతో రాజకీయ పక్షంగా మార్పు

కలకత్తా, ఫిబ్రవరి 23 — పశ్చిమ బెంగాలీలో మొన్నటివరకు అధికారంలో వున్న బోగెనిపీ డెమొక్రాటిక్ ఫ్రంట్‌కు "భారతీయ లీ కేదళ్" పేరుతో పార్టీగా మార్చడానికి విన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

ఇందుకొనుగు మార్చి 23, 24, తేదీలలో ఒక సదస్సు జరుగుతుంది.

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ అధ్యక్షులుగానూ, ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గానూ రాష్ట్ర శాసన అధ్యక్షుడు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య ఏర్పాటు చేశారు.

ఈ పార్టీ జాతీయత, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజం సిద్ధాంతాల ప్రాతిపదికగా పనిచేస్తుందని ప్రొఫెసర్ కబీర్ చెప్పారు.

ఆంధ్రముఖ్యమంత్రి ప్రకటనకు కేరళ మంత్రి ఖండన

తిరువనంతపురం, ఫిబ్రవరి 23 — కేరళ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా తీసుకొన్న డబ్బులో ఒక్క పైసాకూడా జారీయు లేదని ఆర్థిక మంత్రి శ్రీ పి. కె. కుంజు అసెంబ్లీలో ప్రకటించారు.

ఇదివరకు పొరుగు రాష్ట్రపు సమాధానమిస్తూ ఓవర్‌డ్రాఫ్టులతో రిజర్వు బ్యాంకుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కంటె కేరళ ప్రభుత్వం ఎక్కువ మొత్తాన్ని ఇస్తివలసివున్నట్టుగా ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఇటీవల చేసినారన్న ఒక ప్రకటనను కుంజు ఖండిస్తూగా అండించారు.

ఒక పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి మరొక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయమై యథార్థాలను తెలుసుకోకుండా "సత్యదూరమైన ప్రకటన చేయడం పద్ధతి కలదని శ్రీ కుంజు వ్యాఖ్యానించారు.

కేరళకు ప్రస్తుత మంత్రివర్గం అధికారంలో కిపచ్చిన తర్వాత రిజర్వుబ్యాంకు నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా డబ్బులు తీసుకోకుండా వుండేటట్టు చేశామని, అయితే అలా కొనడాన్ని వున్న జకొయిలకూడా వల్లించి వేసినందువల్ల అయిన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్, బీహార్, ఒరిస్సా, మద్రాసు ప్రదేశాలు కొన్ని ఇతర రాష్ట్రాలు రిజర్వు బ్యాంకు నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ ద్వారా డబ్బులను పొందుతూనే వున్నవని, కాబట్టి కొన్నిఇతర రాష్ట్రాల పట్ల మాత్రమే వున్న ఉదార పూర్వక ధోరణి వైపు తమపట్ల చూపకపోవడం అని ప్రాయంతో కూడిన ఓవర్ డ్రాఫ్ట్ మీద డబ్బును కోరలేదని శ్రీ కుంజు ఖండించారు.

రామనగర్‌లో ఆలయ నిర్మాణం

ఆంధ్రరత్న కేంద్ర స్మారక సదనం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 23 — "ఆంధ్ర రత్న" దుగ్గిరాల గోపాల కృష్ణయ్య కేంద్ర స్మారక సదనం సమావేశం మొన్న సాయంత్రం గాంధీ భవనంలో జరిగింది. అసెంబ్లీ స్పీకర్ శ్రీ వి. సూర్యారెడ్డి అధ్యక్షత వహించారు.

ఇంతవరకు జరిగిన కార్యక్రమాల గురించి సమావేశం ఎత్తిచెబింది. రామనగర్ (చీరాల)లో గోపాల కృష్ణయ్య జన్మస్థానాన్ని స్మారకాలని చీరాల కమిటీకి పక్షపాతి చేశారు.

"ఆంధ్రరత్న" అశ్రయాలకు అనుగుణంగా రామనగర్‌లో ఒక దేవాలయం నిర్మాణానికి సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని, తిరుమల దేవస్థానాన్ని అభ్యర్థించాలని కమిటీ నిర్ణయించింది.

హైదరాబాద్ నగరంలో ఒక మెమోరియల్ హాలు, లైబ్రరీ నిర్మాణ ప్రతిపాదనను పలువురు సభ్యులు సమర్థించారు.

అడిషనల్ పి కిటర్ శ్రీ కె. నరహరి రావు, కార్యదర్శి అడిషనల్ సభ్యులుగా పలువురు నాయకులు గోపాల కృష్ణయ్య, ఎ. భగవంతరావు ఎన్. వి. ఎన్. ఆదిత్య ఇ. వెంకటామయ్య, ఎస్. శ్రీనివాసరావు లను ఎన్నుకొన్నారు.

పార్లమెంటరీ హక్కుల కోడేకరణ సమస్యను పరిశీలించడానికి స్పీకర్ అధ్యక్షత తన కమిటీని ఏర్పాటు చేయాలని ఫిబ్రవరి 22 వ తేదీన లోకసభలో పెక్కు మంది సభ్యులు నూదించినట్టు న్యూఢిల్లీ వార్త.

వర్గీకృత ప్రకటనలు

పెండరు నోటీసు.

బిక్కవోలు గ్రామ పంచాయతి

ది 20.2.68 "ఆంధ్రజ్యోతి" 4వ పేజీలో ప్రచురించిన బిక్కవోలు పంచాయతీ వేలం నోటీసు ప్రకటనలో వేలం చేయబడు తేదీ 2.3.68 బదులు 2.3.68 గా సవరించి చదువుకొనవలయును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మున్సిపాలిటీకి 1968-69 వ సంవత్సరమునకు ఎద్దుల హెల్తు సెస్సు నిర్ణయించగాను, ఈ దిగువ సెదహరించిన పరికరములు మరియు అయిల్స్ వస్త్రాలు చేయుటకు గాను ది. 4.3.1968వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు సెక్రటరీగారికి గాని లిఖితవారి అనుమతి పొందిన మరియొకరికి గాని పెండరు తీసుకొనవచ్చును. పెండరు ఫారము ఒక్కంటికి రు. 2/-లు మునిసిపల్ ప్రెసరీలో చెల్లించి ది. 2.3.1968వ తేదీ వరకు తీసుకొనవచ్చును. ఇతర వివరములు కార్యాలయపు వేళలకు వస్త్ర నష్టాలు సంభవించినవని, తొమ్మిది భవనాలు ధ్వంసమైనవని ఆ ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్ సమీపంలోని హూలాన్ రాడార్ కేంద్రంపై వియత్నాంగ్ పలాలు అనుపాస్లు కొట్టాయి

సైగాన్‌కు దక్షిణంగా ఏడు మైళ్ళ దూరంలో వున్న బిన్హ్‌చాన్ ఎయిర్‌పోర్టు సమీపంపై కూడా గెరిలాలు నేటి తెల్లవారుఝామున పెద్ద ఎత్తున దాడి జరిపారు.

సైగాన్‌పై దాడికి ఉత్తర వియత్నాం సన్నాహాలు

సైగాన్ ప్రజలకు ఉత్తర వియత్నాం హెచ్చరికలు. గెరిలాల దాడులు 20 వేల మంది వస్తున్నట్టు కొనవచ్చింది ఈ వారంలో సైగాన్‌లో పెద్ద పోరాటం జరిగేలదని చెప్పుకుంటున్నారు.

కడచిన వారంలో జరిగిన పోరాటంలో 543 మంది అమెరికన్ సైనికులు మరణించారని, దాంతో 1961 జనవరి ఒకటినుంచి యుద్ధంలో మరణించిన అమెరికన్ల సంఖ్య 18,239 కి పెరిగిందని అమెరికన్ ప్రతినిధి చెప్పారు.

జనవరి 30వ తేదిన గెరిల్లాలు ఎదురుదాడులు ప్రారంభించి ప్రస్తుతం 1,00 మంది అమెరికన్లను, 07,510 మంది గెరిల్లాలు మరణించినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

వియత్నాంగ్ గెరిల్లాలు అమెరికా, దక్షిణ వియత్నాం సైనిక స్థావరాలపై ఇటీవల సైగాన్ నగరంలో ప్రవేశించి నాశనం కొనవి. అమెరికా ప్రతినిధి చెప్పారు.

శాంతి చర్చలకు హనోయ్ షరతులు

లండన్, ఫిబ్రవరి 23 — ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులను నిలిపివేస్తున్నట్టు అమెరికా ప్రకటించినప్పటికీ చర్చలకు సిద్ధం కాగలమని హనోయి స్పష్టం చేసినదని గార్డియన్ పత్రిక నేడు పేర్కొంది.

గార్డియన్ పంపిన కేబుల్‌కు సమాధానంగా హనోయిపై సమాచారాన్ని ఎంపిక చేసి గార్డియన్ తెలియజేసింది.

ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి గుయెన్ డుయ్ ట్రిన్ చేసిన ప్రకటనను వివరించవలసిందిగా గార్డియన్ కోరింది.

25 అమెరికన్ విమానాల ధ్వంసం

సైగాన్ సమీపంలోని టాన్ సన్ నూట్ వైమానిక స్థావరంపై ఇటీవల గెరిల్లాలు దాడిచేసినప్పుడు 200 మంది శత్రు సైనికులు మరణించారని, 25 విమానాలు ధ్వంసమైనవని పీకింగ్ రేడియో విన్న వెల్లడించింది.

హ్యూ నగరంలో కూడా అమెరికాకు భారీ నష్టాలు సంభవించినట్టు ఆ రేడియో పేర్కొన్నది.

ఉథాంట్‌తో పార్థసారథి చర్చలు

న్యూయార్క్, ఫిబ్రవరి 23 — సమితిలోని భారత ప్రతినిధి శ్రీ కె. పార్థసారథి మన్న ఇక్కడి సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంటను కలుసుకొని వియత్నాం సమస్యను గురించి చర్చించారు.

వియత్నాం సమస్యపై ఉ థాంట్ ఇటీవలనే న్యూఢిల్లీ, మాస్కో, లండన్, జెనీవా నగరాలలో చర్చలు జరిపిన తర్వాత మొన్న వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ జాన్సన్‌తో చర్చలు జరిపారు.

అయా రాజధానులతో జరిపిన చర్చలపై శనివారంనాడు ఉ థాంట్ సమగ్రమైన ప్రకటన చేయగలరని అనుకుంటున్నారు.

అసియన్ వలసలపై బ్రిటన్ ఆంక్షలు

తమకు అమోదయోగ్యం కాని నైరోబి స్వసీకరణ

నైరోబి, ఫిబ్రవరి 23 — కీన్యా నుంచి బ్రిటన్‌కు అసియన్‌ల వలసపై పరిమితి విధించడానికి బ్రిటన్ రూపొందించిన పథకాన్ని ఆమోదించడంలేదని కీన్యా ప్రభుత్వం స్పష్టం చేసింది.

కీన్యా ప్రెసిడెంట్ జోమో కీన్యాటాతో సంభాషణలు జరుపడానికి ఇక్కడికి వచ్చిన బ్రిటన్ ప్రత్యేక దూత హాల్కిన్ మెర్రీ వారికు కీన్యా అధికారులు ఈ విషయాన్ని స్పష్టం చేశారు.

కీన్యా నుంచి వచ్చే అసియన్‌ల సమస్యలను పరిష్కరించడం బ్రిటన్ బాధ్యత అని అయనకు తెలియజేశారు.

ఇండియా, పాకిస్తాన్ నాయకుల నిరసన

కీన్యా నుంచి బ్రిటన్‌కు వలసవెళ్ళే అసియన్‌లపై బ్రిటన్ విధించిన ఆంక్షల పట్ల నైరోబిలోని భారతీయ, పాకిస్తాన్ నాయకులు తమ నిరసన తెలియజేశారు.

బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన కొత్త శాసనం లక్షలు సంతోషకరంగా లేదని కీన్యా ఉద్యోగులు చెప్పారు.

ఇతని బ్యాంకు పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు

కూరలమ్మి తన అకౌంటును కేవలం 2 రూపాయలతోనే తెరిచాడు. పిండ్ల తరవిడి పొదుపుచేసిన చిన్న మొత్తాలు పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో జమచేశాడు. అదంతా పెద్ద మొత్తంగా మారింది. అవసరమయినప్పుడు డబ్బు తీసుకోవటానికి వీలుగా అతని గుర్తింపు కోసము సేవింగ్సు బ్యాంకులో అతని ఫోటో ఒకటి వుంది!

పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు 4% వడ్డీ ఇస్తుంది! ఈ ఆదాయానికి పన్ను వుండదు. చెక్కుల సౌకర్యం వుంటుంది. ఈ వసతులన్నింటా పెద్ద అధికారులుకూడా పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకులో ఆకర్షితులవుతారు.

60,000 పోస్టాఫీసులు సేవింగ్సు బ్యాంకు పత్రాలను మీ ఇంటిదగ్గరగానే అందజేస్తున్నాయి.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

davp 67/459

పెండరు నోటీసు

బిక్కవోలు గ్రామ పంచాయతి

ది 20.2.68 "ఆంధ్రజ్యోతి" 4వ పేజీలో ప్రచురించిన బిక్కవోలు పంచాయతీ వేలం నోటీసు ప్రకటనలో వేలం చేయబడు తేదీ 2.3.68 బదులు 2.3.68 గా సవరించి చదువుకొనవలయును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీ

భీమవరం మున్సిపాలిటీకి 1968-69 వ సంవత్సరమునకు ఎద్దుల హెల్తు సెస్సు నిర్ణయించగాను, ఈ దిగువ సెదహరించిన పరికరములు మరియు అయిల్స్ వస్త్రాలు చేయుటకు గాను ది. 4.3.1968వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు సెక్రటరీగారికి గాని లిఖితవారి అనుమతి పొందిన మరియొకరికి గాని పెండరు తీసుకొనవచ్చును. పెండరు ఫారము ఒక్కంటికి రు. 2/-లు మునిసిపల్ ప్రెసరీలో చెల్లించి ది. 2.3.1968వ తేదీ వరకు తీసుకొనవచ్చును. ఇతర వివరములు కార్యాలయపు వేళలలో తెలుసుకొనవచ్చును.

(1) కనీసరి వెన్ని అర్థికల్సు
(2) ఎడ్ల మేత
(3) బ్రాకెరు అయిలు, గ్రీజు.
(4) మలేరియల్ "బి" అయిలు, అంటిమస్కిటో లార్వనైడు అయిల్.

కె. సత్యనారాయణ,
పెక్రటరీ-ఇన్‌ఛార్జి

19.2.1968.

ప్రకటన

తెనాలి మున్సిపాలిటి

Roc. A-1 No. 14505/67-8

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది. 5.3.68 తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి అవసరమైన ఆ తర్వాత తేదీలలోను తెనాలి మున్సిపల్ కొన్నిటు వారి ఆధీనములో గల (1) కూరగాయల మార్కెట్టు (2) చేపల మార్కెట్టు (3) అంతువంతాల మరియు మాంసము మార్కెట్టు (4) పెద్దగు మార్కెటు మరియు (5) రోడ్డుమార్జినులలో పీజు వసూలు చేసుకొనే హక్కులను మరియు మానుస్వామి నాయుడు రోడ్డులోని స్థాల్స్ గుత్త కిచ్చుటకుగాను 1968-69 సంవత్సరమునకు మున్సిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలం చేయబడునని తెలియజేయబడినది.

ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసు పనిచేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం) మీర్జా అన్వరిబేగ్,
తేది 19.2.68. సెక్రటరీ.

ప్రకటన

తెనాలి మున్సిపాలిటి

Roc. No. 14505/67-A1-7.

ఇందుమూలమున తెలియజేయునది ఏమనగా ది. 2.3.1968 తేదీ శనివారం సాయంత్రం గం 3.00 ల వరకు తెనాలి మున్సిపలి కొన్నిటు వారికి 1968-69 సంవత్సరమునకు కావలసిన ది 19.2.68 తేదీగల పెండరు నోటీసు తేదీలలోని బబుములు సక్రమంగాను పెండరు కోరబడుచున్నవి. పలయువారు ది 1.3.68 తేదీ లోపల మున్సిపలి ప్రెజరీ వేళలయందు షెడ్యూళ్ళు కొనియున్నూ. డిపాజిట్టు నోటిఫికేషనులో పేర్కొనబడిన పద్ధతిగా నిర్ణయించి పెండర్లు పడిపిడిగా దాఖలు చేయవలెను.

ఇతర వివరములు. మున్సిపల్ హెల

పేదలకు లాభించే విధంగా సహకార చట్టం సవరణ

బడ్జెటు చర్చ సందర్భంలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23—

సామాన్యులకు, పేదరైతులకు పరపతి సౌకర్యాలు లభించే విధంగా సహకారచట్టాన్ని సవరించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కనుమూరి బోడేశ్వరరావు సూచించారు.

దిపిసీను అభివృద్ధి ప్రణాళిక

తగు చర్యలు గైకొనాలని శ్రీ మండలి వెంకట కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 23— దివిసీమలో అమలుజరుగుతున్న సహకార వ్యవసాయ ప్రణాళిక, మత్స్య పారిశ్రామిక అభివృద్ధి పథకాలను ఇప్పుడిదంగా పర్యవేక్షించడానికి అయా ప్రాంతాలలో పేద ప్రజలకు ఆరోగ్యకరమైన క్రొత్త గ్రామాలను నిర్మించవలసిన అవసరాలను గురించి కేంద్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ జగజ్జీవనరావుకు కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు ఉపాధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

ఆ విజ్ఞప్తి సమర్పించి దివిసీమలో గ్రామాల గృహ వసతి ప్రణాళికను అయిదు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ ప్రణాళిక ద్వారా పీడుకు, ముసుగు, మందివిడి వంటలు ఏర్పాటుచేసిన ఇరుకు స్థలాలను పేదలకు ఉచితంగా కేటాయించి, ఇళ్ళు కట్టుకోవడానికి ఋణాలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.

ఎదురు మొండి, వరదివర, గజిపేనవరం, కమ్మిసపాలెం, బావదేవరపల్లి, మందిపాకల, గొల్లపాలెం, ఉప్పిపాలెం, ప్రాంతాలలో భూములేని పేదలకు పంగామేశ్వరం, పాత ఇనకారి, కొప్పాగుండి, గుల్లలమూడి, నాగుగుంట, అవిశెట్లదిన్న ప్రాంతాలలో మత్స్యకారిగ్రామాలకు సూతన గ్రామాలను వెలకొల్పవలసిందిగా శ్రీ కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ప్రణాళిక తయారుచేయుంటే విషయంలో రాష్ట్ర గృహ వసతి శాఖ మంత్రి శ్రీ వెంకట రామానాయుడు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ శ్రీ వెంకట రమణారెడ్డితో శ్రీ కృష్ణారావు హైదరాబాదులో చర్చిస్తారు.

మార్చి మొదటి వారంలో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ దిపిసీమలో పర్యటించి ప్రణాళిక తయారుచేయడానికి అవసరమైన ప్రాథమికతర్యలను గైకొనగలరని శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

ఆంధ్రయూనివర్సిటీ కాలేజీలు

తిరిగి సక్రమంగా పనిచేస్తున్నవట

విశాఖపట్నం ఫిబ్రవరి 23— విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యోగం కారణంగా పెక్కురోజులపాటు అంతరాయం కలిగిన తర్వాత నిన్నటినుంచి ఇక్కడ ఆంధ్రయూనివర్సిటి ఇంజనీరింగ్, అప్లయిడ్ సైన్సు కాలేజీలు తిరిగి పని చేస్తున్నాయి. ఈ విద్యాసంస్థలు శ్రీందటి శుక్రవారంనాడు ఎనిమిదో తారీఖు ప్రారంభమైనాయి.

ఈ మూడు కళాశాలలు సక్రమంగా పని చేయగల్గుతున్నట్టు యూనివర్సిటి రిజిస్ట్రారు శ్రీ గోపాలకృష్ణారెడ్డి చెప్పారు.

కళ్లాలలో అసంఖ్యాక కళాశాల విద్యార్థులు కూడా సమ్మెను విరమించి తిరిగి తరగతులకు హాజరుకావడానికి ఇష్టపడుతున్నారని తెలుస్తున్నది.

కరీంనగర్ జిల్లాలో దుర్భిక్ష ప్రాంతాలు

జిల్లా కలెక్టరు సందర్శన

కరీంనగర్, ఫిబ్రవరి 23— పెద్దపల్లి తాలూకాలో దుర్భిక్షానికి గురైన గ్రామాలు, ఎండపల్లి, జగిత్యాల, పైడిపల్లి, కొత్త పేటలలో కరీంనగర్ జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. మాలకొండయ్య ఇటీవల పర్యటించారు.

జగిత్యాల తాలూకాలో దుర్భిక్షానికి తోడు వైద్య జగడపేట, అప్పారావుపేట, వెంకటాపూరు గ్రామాలలో కూడా జిల్లా కలెక్టరు పర్యటించారు.

ధర్మారం, ఎండపల్లి, పైడిపల్లి గ్రామాలు ఇరిగేషన్ పనులను, చెరువులను కలెక్టరు పరిశీలించారు. ఈ గ్రామాలలో నీటి కొరతవల్ల పశువులు ఎండిపోతున్నవి.

పెగూరు ప్రాజెక్టును కూడా కలెక్టర్ పరిశీలించారు.

బస్సు కిందపడి వ్యక్తి దుర్మరణం

జగ్గంపేట జంక్షన్‌వద్ద సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఫిబ్రవరి 23— పామర్రు కోటకు చెందిన శ్రీ యేజ్జు నాగరాజు (55) సైకిలుమీద కత్తిమూరు వెళుతుండగా 18 వ తేదీన పెద్దాపురం, జగ్గంపేట జంక్షన్‌వద్ద ఎలేశ్వరం నుంచి కాకినాడ వెళుతున్న బస్సు కిందపడి అక్కడి కక్కడే మరణించాడు.

పెద్దాపురం డివ్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ మహమ్మద్ షాహబాబ్ పర్యవేక్షణ కింద పనిజేస్తున్నట్టి శ్రీ త్రిపురాన కృష్ణారావు సహకారంతో పర్యవేక్షణ ఎస్సైగారు శ్రీ పూపాటి నరసింహరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తణుకులో పంథొమ్మిది ఒప్పుకోలు

ఎనమండుగురు మరణించినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, ఫిబ్రవరి 23— ఇక్కడ మరో వ్యాధి ప్రబలినది. పంచాయతీ ఆఫీసు శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి టీకాలు వేస్తున్నారు.

ఇంతవరకు వ్యాధి 18మందికి సోకగా, ఎనిమిదిగురు మరణించారు.

వ్యాధి ఉధృతం అగ్గి అదుపులోకి వస్తున్నది.

ప్రజా సహకారంతో పంచాయతీ ఆరోగ్య శాఖవారు చురుకుగా పనిచేస్తున్నారు.



విజయవాడలో తనకు జరిగిన షష్టిపూర్తి సన్మానానికి సమాధానమిస్తున్న డాక్టర్ కంభంమెట్టు విష్ణు వరదరావు. సభాధ్యక్షులు శ్రీ పి. రాఘవేంద్రరావు, శాసనసభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావులను కూడా చిత్రంలో చూడవచ్చు

డాక్టర్ విష్ణువర్ధనరావు షష్టిపూర్తి సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ ఫిబ్రవరి 23 — ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద బోర్డు సభ్యులు, డాక్టరు కంభంమెట్టు విష్ణువర్ధనరావు మునిసిపల్ కొమ్మినలుగా, వ్రతికాసంపాదకులుగా, రాజకీయవేత్తగా, ఆంధ్రదేశపరి కాంగ్రెస్ విగ్రహం ప్రతిష్ఠాపన సంఘం కార్యదర్శిగా చేసిన బహుముఖ సేవలను ఇటీవల శ్రీ రామ మోహన్ గ్రంథాలయ హాలులో జరిగిన ఆయన షష్టిపూర్తి అభినందన సభలో సమర్థించుకుంటూ ప్రశంసించారు.

వైద్య విద్వాన్ శ్రీ పి. రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు మాట్లాడుతూ తమకు డాక్టరు విష్ణువర్ధనరావుతో గడిచిన 40 సంవత్సరాలుగా గల పరిచయాన్ని వివరించారు. ఆయుర్వేద వైద్య విధానం గురించి అందు శ్రీ విష్ణువర్ధనరావుకు గల అపారజ్ఞానాన్ని ఆయన వివరించారు.

ఆయుర్వేదవైద్యవిధానంలో పరిశోధనలు జరగాలని, విజయవాడలో "పరిశోధనాలయ"ను నెలకొల్పాలని ఆయన సూచించారు. శ్రీ మల్లెపల్లి లక్ష్మయ్యరావుసుందరశ్రీలు వివిధ పాటలు పాడారు.

శ్రీయుతులు పాలపూడి ఓబీశ్వరరావు శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి, దూపగుంటి ఒబీశ్వరరావు, వెల్లంపల్లి గోపాలకృష్ణ, గిపరియ్య, వేదమూర్తి కృష్ణమూర్తి, మోపిదేవి శేషగిరిరావు తదితరులు వివిధ రంగాలలో శ్రీ విష్ణువర్ధనరావు కృషిని కొనియాడారు.

ఆహ్వానసంఘం తరపున డాక్టరు దూపగుంట రాధాకృష్ణమూర్తి, శ్రీరామమోహన గ్రంథాలయం వ్యవస్థాపకుడు ఉదుపుడి శ్రీ యు. వి. ఓబీశ్వరరావు, డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ శిష్టా వీరగ్రీవశాస్త్రి, మరి కొందరు మాట్లాడి పత్రిలతో డాక్టరు రావును సత్కరించారు. సభ చివరకు వాలుమాలలతో వేడుకు.

డాక్టరు విష్ణువర్ధనరావు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయుర్వేద వైద్యవిధానం తమకనుభవాలలో తరతరాలుగా వున్నదని, తమ పూర్వీకులు కొన్ని గ్రంథాలు వ్రాశారని పేర్కొన్నారు. తమ గురువులు శ్రీ ప్రతిభాది భయంకర కృష్ణమాచార్యులు ప్రజ్ఞతో ఆయన శోభోత్సవ అర్పించారని.

డాల్ఫిన్‌నోస్ స్థల విక్రయం సమస్య

పరిశీలన పౌరుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 23— దల్పిన్ నోస్ స్థలాన్ని విక్రయించినట్టు వచ్చిన వార్తలను విని స్థానిక ప్రజలు, కాంగ్రెసు కార్యకర్తలు దాదాపుగా అందోళనను వ్యక్తపరచారు.

ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవలసిందిగా పౌరులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆ స్థలం భవిష్యత్తులో కేంద్ర రక్షణ శాఖ వారికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

ప్రస్తుతం అక్కడ లైట్‌హౌస్ వున్నది. ఈ లైట్‌హౌస్ ప్రమాదంలో రెండవది.

అమలాపురం విద్యార్థులచే హిందీ వ్యతిరేక ఆందోళన పరమణ

అమలాపురం, ఫిబ్రవరి 23—

పట్టణంలో నిన్న స్కూల్స్‌ను తెరిచి తెరవగానే విద్యార్థులు హిందీ వ్యతిరేక ఆందోళనను పరమించి క్లాసులకు హాజరుకాలేదన్నారు. స్థానిక ఎస్.వి.ఆర్. కాలేజీ విద్యార్థులు 19వ తేదీ నుంచి తరగతులకు హాజరుకావడంలేదు.

ఎలమంచిలిలంక సర్పంచ్ మృతి

నరసాపురం ఫిబ్రవరి 23— ఎలమంచిలి లంక సర్పంచ్ శ్రీ వల్లపు నారాయణరావు 15 వ తేదీన మృతిచెందారు. ఆయన వయస్సు 44 సంవత్సరాలు. ముగ్గురు కుమారులు, కుమార్తె భార్య వున్నారు.

సెల్లూరు మునిసిపల్ వ్యవహారాలలో మంత్రి జోక్యం — అసెంబ్లీలో ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 23—

సెల్లూరు మునిసిపల్ పరిపాలనలో మంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు జోక్యం చేసుకున్నట్టు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో ఆరోపించారు.

సభ్యులతోపాటు మంత్రి కూడా నెల్లూరు జిల్లాకు చెందినవారే.

శ్రీ సంజీవరెడ్డి క్రిందటి సంవత్సరం పురపాలక సంఘం ఎన్నికలకు ముందు నెల్లూరువారి గుంటూరుకు సర్దుగు గుమస్తాలను బదిలీ చేయడం గురించి వివరణ జరిపించాలని ముఖ్యమంత్రిని కోరారు.

ఈ విషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు సభలో వున్న ముఖ్యమంత్రి తన సహచరుని సమర్థించుకుంటూగాని, సభ్యుని అభ్యర్థనకు సమాధానం మివ్వడంగాని చేయలేదు.

కాని, పరిపాలన సంబంధమైన కార్యక్రమాలన్ని బదిలీలు జరిగినట్టు మంత్రి ప్రకటించారు.

అంతకు ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. లక్ష్మన్న లేచి, పరిపాలన సంబంధమైన కార్యక్రమాలంటే ఏమిటో తెలపాలని మంత్రిని సూటిగా అడిగారు.

అసెంబ్లీలో ప్రశ్నలు వచ్చిన తన్న కారణంపై గుమస్తాలను మరొక చోటికి బదిలీ చేయవద్దనా అని తమాషాగా పూర్వకంగా శ్రీ లక్ష్మన్న ప్రశ్నించారు.

ప్రారంభంలో శ్రీ రావిపాటి మహాసుందరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇద్దరు అప్పర్ డివిజన్ గుమస్తాలు నెల్లూరు నుంచి గుంటూరు మునిసిపాలిటీకి బదిలీ అయ్యారని చెప్పగా, ఆ ఇద్దరు మాత్రమే కాక మరి ఇద్దరు లోయర్ డివిజన్ గుమస్తాలుకూడా బదిలీ అయ్యారని సభ్యుడు తెలియజేశారు. శ్రీ ఎ. మాధవరావు కూడా నెల్లూరు గుమస్తాలను బదిలీచేశారన్న సభ్యుని మాటను ధ్రువపరచారు.

ఈ గుమస్తాలు 1961 నుంచి నెల్లూరు లోనే పనిచేస్తూ వచ్చారని, గుంటూరులో కొన్ని కాళీలు వచ్చినప్పుడు వారిని మునిసిపల్ డైరెక్టరు బదిలీ చేశారని చెబుతూ, ఈ విషయంలో తాను జోక్యం చేసికొన్నానన్న విషయం నిజం కాదని మంత్రి ఖండించారు.

ఆ సమయంలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్యలేని, ఒకే జిల్లాలోవున్న మునిసిపాలిటీలలో కూడా ఒక చోటనుంచి మరొక చోటకు బదిలీలను ప్రభుత్వం గుమస్తాలను బదిలీ చేయడానికి వీలులేదని పేర్కొన్నారు. మరొక జిల్లాకు బదిలీలు ఏ పద్ధతిగా జరిగినవని ప్రశ్నించారు.

పరిపాలన సంబంధమైన కారణాలపై బదిలీలు జరిగినట్లు మంత్రి సమాధానమివ్వగా, మార్కెట్టు సభ్యుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి లేచి, బదిలీలకు వ్యతిరేకంగా పర్యటించడం జరిగిందని చెబుతున్నప్పుడు, ఎదిపాలన పౌరులకు దృష్ట్యా చేశామనడంలో అర్థమేమిటని ప్రశ్నించారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రశ్నకు మంత్రి బదులు చెబుతూ, బదిలీ అయిన గుమస్తాలలో ముగ్గురు మునిసిపల్ చెయిర్మన్ బాధ్యత చెందిన వారన్న విషయం తనకు తెలియదన్నారు.

రాజమండ్రి మునిసిపాలిటీ ఎన్నికల కార్యక్రమం

రాజమండ్రి, ఫిబ్రవరి 23— రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలకు నామినేషన్లను 26వ తేదీనుంచి మార్చి ఒకటవ తేదివరకు స్వీకరిస్తారు. నామినేషన్ల స్క్రూటినీ మార్చి రెండవ తేదీన జరుగుతుంది. కాలగడువు తేదీ మూడు గంటలలోగా నామినేషన్లను ఉప సంహరించుకోవచ్చు.

మార్చి 25వ తేదీన పోలింగ్ జరుగుతుంది. 26వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.

కోరంలేక అసెంబ్లీ వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 23— నిన్న సాయంత్రం కోరంలేకపోవడంగా అసెంబ్లీ వాయిదాపడింది.

శ్రీ బి. శ్రీనివాసరావు

మంగళగిరి పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఫిబ్రవరి 23— గుంటూరు జిల్లా మంగళగిరి పంచాయతీ సర్పంచ్‌గా గుంటూరు తాలూకా హరిజన కాంగ్రెసు నాయకులు శ్రీ బల్లా శ్రీనివాసరావు నిన్న ఎన్నికయారు.

ఈ పంచాయతీకి అధ్యక్షులుగా హరిజన సభ్యుల ఎన్నిక కావడం ఇదే ప్రథమం.

సమితి విస్తరణాధికారి శ్రీ ఎం. రామారావు ఎన్నికను నిర్వహించారు.

శ్రీ శ్రీనివాసరావుకు 12 ఓట్లు రాగా, ప్రత్యర్థి శ్రీ తాడేపల్లి మార్కండేయులుకు అయిదు ఓట్లు వచ్చాయి.

తొగడి సర్పంచ్ శ్రీ ఉడతా వీరాస్వామి మీద అవిశ్వాసం ప్రకటించిన కారణంగా ఇప్పుడీ ఎన్నిక జరిగినది.

తెనాలి తాలూకా గ్రామోద్యోగుల సమ్మె విరమణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి ఫిబ్రవరి 23—జిల్లా కలెక్టరు ఇచ్చిన హామీల దృష్ట్యా ఏడు రోజులుగా సాగిస్తున్న సమ్మెను విరమించడానికి నిన్న ఇక్కడ జరిగిన అత్యవసర సమావేశంలో తెనాలి తాలూకా గ్రామోద్యోగుల సంఘం తీర్మానించింది.

గ్రామోద్యోగుల పట్ల ఆర్. డి. ఓ. అనుచితంగా ప్రవర్తించినట్లు వచ్చిన ఆరోపణల గురించి విచారణ జరిపి, తగు చర్యను తీసుకొనగలనని, మూడు మాసాలుగా బకాయి పడిన జీతాలను చెల్లించే విషయం అత్యవసరమైన ఏర్పాట్లు చేయగలనని, సమ్మె చేసిన కారణంపై కక్షతో ఎట్టి చర్యలను గైకొనబోమని కలెక్టరు హామీ ఇచ్చారు.

శ్రీ పై. వి. కుటుంబరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. తాలూకా అంతట నుంచి 147 మంది సభ్యులు సమావేశానికి వచ్చారు.

ఒకే పట్టులో 40 మెట్రిక్ టన్నుల చేపలు

పెద్దాపురం, ఫిబ్రవరి 23— కాకినాడలోని ఏకదేవ అనిపెట్ డైరెక్టరు శ్రీ శివలెంక ఈశ్వరరావు మోసు ఇక్కడ "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ, అన్నవరం పంచాయతీ సమితికి చెందిన మత్స్యకారిగ్రామిక గ్రామం కాకినాడ తీర సముద్రతీరంలో ఒకే ఒక పట్టులో, ఒకే పట్టులో 40 మెట్రిక్ టన్నుల బరువు గల సముద్రం చేపలుపడినాయని తెలియజేశారు.

దానిని వేలం వేయగా, రు 23,300లు వచ్చాయని ఆయన చెప్పారు. అదే రోజున మొత్తం 50 వేల రూపాయల విలువ గల చేపలు పట్టబడడం మరొక విశేషమని ఆయన అన్నారు.

ఆకాశవాణి

ఆదివారం, ఫిబ్రవరి 25

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6.00 వందేమాతరం, భక్తిరంజని. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తి సుధాకర్. 6.50 బజారు రేటులు. 6.55 సినిమా సంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కథన. 7.30 అమరవాణి. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 పొమ్మరిల్లు. మ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 5.00 తరగద్ద నాటిక. సా 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 కృష్ణవేణి. 6.30 ఉభయతుళ్ళ పని ఉత్తరాలు జవాబులు 6.45 పల్లెగీతాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతం. 7.45 సరదాకబోదిని. సమస్యాపూరణం. 8.15 మధ్యతరగతి సమస్యలు. 8.25 భరతనాట్యం. 8.30 పోషేశ్వరరావు గాత్రం. 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 ఢిల్లీనుంచి రిలే. 9.45 సంగీత కచేరి. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రహార సమాప్తి.

హైదరాబాద్ — ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6.30 వందేమాతరం. మంగళధ్వని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని. 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత కథన. 7.30 అమరవాణి. 7.45 సూక్తిసుధాకర్. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 నాట్యమనం: వయోలిన్ మ 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 రంగవల్లి. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.40 చిత్రసీమ. 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రసీమ. 2.10 బాలవినోదం. 3.00 జానపదకళ. సా 5.55 స్థానిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. విరామసంగీతం. 6.30 వ్యావసాయిక విజ్ఞాయాలు. 7.00 తెలుగులో వార్తలు. 7.15 తెలుగుపాటలు. 7.30 లలితసంగీతం. 7.45 పద్దెంటో మహాశ్చర్య సంగీతం. 7.55 ఎరామ సంగీతం. 8.15 ఈ మధ్యపు పాటలు 8.20 సగరవాణి. 8.30 చిత్రసీమ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 9.45 సంగీత కచేరి. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రహార సమాప్తి.

మద్రాస్ — ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ 6.00 వందేమాతరం. మంగళధ్వని. 6.30 వేద కార్యక్రమం పఠనం. నాదస్వరం సూక్తి 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 బజారు రేటులు. 6.55 వాద్యసంగీతం. 7.30 చిత్రగానం. 8.00 మిల్రైస్. 10.15 వాద్యసంగీతం. 10.30 మధురగీతం 10.55 ఆంగ్లంలో వార్తలు మ 12.00 గాత్రం. 12.30 సూర్యకాంతి. 1.00 వీణ. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. 3.00 మీరు కోరిన పాటలు. 3.30 నాటకప్రసారం సా 5.30 చిత్రగానం. 6.00 వాక్చిత్రప్రసారం. 6.15 కార్యక్రమ వివరణ. ప్రత్యేక ప్రకటనలు. 6.30 వాద్య సంగీతం. 7.45 చిత్రగానం. 7.30 వ్యవసాయ వార్తలు. 8.00 గాత్రం. 8.45 రేడియో స్కూపర్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 రవీంద్రుడు వీణ. 11.00 జనగణమన. ప్రహార సమాప్తి.

మద్రాస్ — బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ 6.57 వందేమాతరం. మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 ఇష్టగీతాలు. 7.30 మద్రాసు పలకలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.45 అటవిమిషు. 9.30 కారంగం. 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 మత్స్యగ్రంథి నాటిక. సా 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాసు ఎవరి. 7.00 తెలుగులో వార్తలు. 8.45 ఇతర ప్రాంత సంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జనగణమన. ప్రహార సమాప్తి.

క్రీడాభిరామం

రెండవ క్రికెట్ టెస్ట్

న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్ ప్రతిభ

239 పరుగులుచేసి డౌలింగ్ రికార్డు

మొదటి ఇన్నింగ్సులో 502 కు ఆలౌట్

(క్రిస్టచర్చి, ఫిబ్రవరి 23 —

భారత, న్యూజిలాండ్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీలో న్యూజిలాండ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 502 పరుగులు చేసింది.

డౌలింగ్ 239 పరుగులుచేసి న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో కొత్త రికార్డు నెలకొల్పారు.

న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్సు తరు జట్టులో స్కిప్పర్ కివస్వామి, నాబూనాపుతో కలసి ఇండియా బ్యాటింగ్ ప్రారంభించింది. వర్షంగా బౌర్ చేశారు.

స్కోరు: నెహ్రూ క్రికెట్ క్లబ్ (పాలకొల్లు) 86 పరుగులు (హెచ్. ఎస్. కర్ణ 37. కివస్వామి నాయుడు వికెట్లకు 22. బాబూరావుకు వాకౌటు వికెట్లకు 26)

విజయవాడ XI 66 (హెచ్. ఎస్. కర్ణ ఏడు వికెట్లకు 30. సత్యనారాయణ మూడు వికెట్లకు 19).

ఏడుపాలలో వెంకటేశ్వర మెమోరియల్ చెడుగుడు పోటీలు

ఏడుపాలు, ఫిబ్రవరి 23— వెంకటేశ్వర మెమోరియల్ అఖిల భారత చెడుగుడు టోర్నమెంట్లకు పోస్టుమాస్టరు జ్యూడిషియల్ సెకండ్ కాపీ మేజిస్ట్రేటు శ్రీ ఎమ్. వి. సుబ్బారెడ్డి మొన్న ప్రారంభోత్సవంచేశారు. ప్రాథమిక దశలో నాకౌట్ పద్ధతిపై ఈ టోర్నమెంటు నిర్వహించబడుతున్నది.

మొదటి పగం అయిన 13 పాయింట్లు సాధించిన దీపాలకు చందిన ఆర్. వి. సత్యరావు మెమోరియల్ జట్టు, రెండవ పగంలో మరి 14 పాయింట్లను సాధించింది. క్రిస్టియన్ (బ్రదర్స్ జట్టు (పొన్నూరు) మొత్తం మ్యాచ్‌లో 18పాయింట్లు మాత్రమే సాధించ గలిగింది.

సదరు మెమోరియల్ బాలుర జట్టు 35 పాయింట్లు సాధించగా, అరేమండ్ల జట్టు 18 పాయింట్లు మాత్రమే సాధించగలిగింది.

కనకట్ట జట్టు (దావన్నపాలెం) రాధాకృష్ణ మెమోరియల్ జట్టు (పొన్నూరు)లు వరి 24 పాయింట్లను సాధించాయి. అందువల్ల ఈ మ్యాచ్ డ్రా అయినట్టు ప్రకటించారు.

బొంబాయిలో సి. కె. నాయుడు మెమోరియల్ క్రికెట్

బొంబాయి, ఫిబ్రవరి 23—బొంబాయిలో ఇండియా, ఇంటర్నేషనల్ XI జట్టు అమర్యాద వేడు సి. కె. నాయుడు మెమోరియల్ క్రికెట్ ప్రారంభమైనది.

ఆనే గెలుచుకొన్న భారత క్రికెట్ జట్టు కెప్టెన్ హనుమంతసింగ్ ముందుగా బ్యాటింగ్ చేయవలసిందిగా ఇంటర్నేషనల్ జట్టును కోరాడు.

ఇంటర్నేషనల్ జట్టు లంచ్ విరామ సమయానికి మూడు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది.

విజయవాడ XIపై వాలకొల్లు నెహ్రూ క్లబ్ విజయం

గుంటూరు క్రికెట్ ఫలితాలు

గుంటూరు, ఫిబ్రవరి 23— గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో నిన్న జరిగిన గుంటూరు క్రీడాసేవా క్లబ్ (కెసిఎ) టోర్నమెంటులో పాలకొల్లులకు చెందిన నెహ్రూ (కెసిఎ) క్లబ్ 29 పరుగులతో విజయవాడ XI జట్టుపై విజయాన్ని సాధించింది.

పాలకొల్లు జట్టులో స్కిప్పర్ హెచ్. ఎస్. కర్ణ బహుమతి ప్రదర్శించి 37 పరుగులను స్కోరు చేశారు. విజయవాడ

విపణివీధి

విజయవాడ, ఫిబ్రవరి 23—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	492.00
" 10 గ్రాములు	5.00

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	510.00
పాలకొల్లులో	500.00
అమలాపురంలో	490.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపు	34.50
వెంబర్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుపు	72.00
వెంబర్లు	86.42

అపరాలు

కందులు	95.00
మినుములు	90.00
పెసలు	90.00
శనగలు	125.00
వేరుశనగకాయలు	82.80
వేరుశనగ పప్పు	118.75
వేరుశనగ నూనె	280.40

మద్రాసు మార్కెట్

(టెలిఫోన్)

మద్రాసు, ఫిబ్రవరి 23—

వేరుశనగ నూనె	245.00
వేరుశనగ పిండి	36.50
వేరుశనగపప్పు	91.00
ఆముదపు నూనె	260.00

వీగల్ ఇంజన్లు

అత్యుత్తమ శక్తితో మూడు వైజాలలో చిన్న ఇంజన్లు

2 హెచ్. పి. & హెచ్. పి &

7 హెచ్. పి

ప్రతి అవసరానికి మరియూ

తక్కువ బరువుగల ఇంజన్

76 సి.సి.-8 హెచ్.పి 5500 ఆర్.పి.ఎం.

వాటర్ కూల్డ్ స్ప్రేయర్లు

తయారు చేయువారు

వీగల్ ఇంజన్స్ & ఇంజనీరింగ్ లిమిటెడ్

31 చిత్తరంజన్ ఎవిన్యూ. కలకత్తా—12.

డీలర్స్: M/S ఆర్. ఆర్. ఎజెన్సీస్—పటమట రోడ్డు, విజయవాడ-3.





1½ టన్ను పేలోడు

ఫార్గో D-300

D-300

ఫార్గో D-300 నాలాకైన పెద్ద బండి మీదు నిరీక్షిస్తూన్నది! తక్కువవెల, నిర్వహణలో పొదుపు, అధికమైన పేలోడు సామర్థ్యంతో విశిష్టత, బహుముఖోపయోగం, సౌలభ్యత అన్నీ మేళవించి వున్నాయి. పికప్ వాన్‌గా, స్టేషన్ వాగన్‌గా, బట్వాడా వానుగా లేక అంబులెన్స్‌గా వుపయోగించవచ్చు. పట్టణంలోను పరగణాలలోను మనుష్యులను సరకులను తీసుకు వెళ్ళడానికి అదర్శమైన బండి.

ఫార్గో D-300 ఒక్కటే మీకు లభింపజేస్తుంది
• శక్తివంతమైన 28.35 H.P. పెట్రోలు ఇంజను • కావలసిన స్థలం 3,112 మి మి (123 అం) WB లేక 3,366 మి మి (133 అం) WB
• సులభంగా త్వరగా రిపేరీలకు అనువుగా పూర్తిగా తెరువబడే హుడ్
• ప్రిమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్ వారి తయారీ



వాయిదాల పద్ధతిని కొనుగోలు

సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిద్వారా సులభంగా వాయిదాల పద్ధతిలో కొనడానికి ధన సహాయం ఏర్పాటు చేయబడగలదు.



TVS

తతర వివరములకు వీరికి వ్రాయండి :

టి. వి. సుంద్రమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మదురై - తిరుచి - తిరువల్లేలి - తిరుప్పూర్ - సేలం - కోయంబత్తూరు - త్రివేంద్రమ్ సబ్‌డీలర్లు: పి. యన్. కృష్ణఅయ్యర్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, త్రిచూరు - పి. పి. ఆటోమొబైల్స్ లిమిటెడ్, కాలికట్ - ది క్లాంప్ ఆటోమొబైల్స్ క్విలన్-మనోరంజన్ గంతూరి & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచేరి.

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - కింగ్‌కోఠి - పికింద్రాబాదు (ఆ. ప్ర.) సబ్ డీలర్లు: గారపాటి గ్యారేజ 1959, విజయవాడ - శ్రీ పట్టాభిరామ్ కమర్షియల్ సిండికేట్, కాకినాడ & విశాఖపట్టణము - డి. యస్. ఆటో మొబైల్స్, నెల్లూరు - ది మోటార్ సేల్స్ కో, అనంతపూరు & కర్నూలు - టి. యన్. రఘువాధరెడ్డి, కడప - శ్రీ వెంకటేశ్వరా ఆటోమొబైల్స్, హిందూపురం - పి. వి. ప్రెస్సు & కో. గుంటూరు & పెద్దాపురం

ఆ.4273

మార్చి 1 విడుదల!

డిస్ట్రిబ్యూటర్లు :

• గుంటూరు, నెల్లూరు జిల్లాలు: విశ్వశాంతి డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ.3 • తూర్పు గోదావరి జిల్లా: శ్రీ సాయిబాబా పిక్చర్సు • సీతంపేట, రాజమండ్రి, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలు: పూర్ణా ప్రొడక్షన్స్, విశాఖపట్టణం.3. • రాయలసీమ: సివరాజ్ పిక్చర్సు • గుంతకల్లు, నైజాం: శ్రీధర్ మూవీస్ • పిఠాపురం, పైడిపాడు: ఇండియా పిక్చర్సు, బెంగుళూరు. మిగిలిన ఏరియా: అరుణోదయ పిక్చర్ డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ.3.

SUVARNA

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers, Ltd4
Vijayawada 2 Editor Narla Venkateswara Rao

మృతజ్ఞత

నా సోదరుడు చి॥ వేణుగోపాలరావు కుమారుడు చి॥ వెంకటవలం B. E. (Final) కు నా మేనకోడలు చి॥ సౌ॥ రాజ్యలక్ష్మి M. A. (Final) ల వివాహ మహోత్సవమునకు విచ్చేసిన పెద్దలకు, బంధు మిత్రులకు శుభాశీస్సు లందజేసిన యావన్మందికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములను తెలియజేయుచున్నాను.

ఇట్లు,
పిన్నమనేని వెంకటకుటుంబరావు.

తేదీ 18.2.1968.

నూజివీడు గ్రామ పంచాయతీ
వేలం ప్రకటన

కృష్ణా జిల్లా నూజివీడు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఈ దిగువ పదహారు అంశాలు 10.3.69 వ తేదీన ఎగిక్యూటివు ఆఫీసరుగారిచే ది 20.2.68 తేదీ సాయంత్రం 3 గంటలకు పంచాయతీ ఆఫీసులో వేలము వేయబడును. కావున పాటదారులు పాటదారులు లిఖిత ధరావత్తు చదివి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

అంశము పేరు		ధరావతు
1. గ్రామములో పశువులు దొడ్డిలో దున్నుముకు వసూలు చేసుకొను హక్కు		రు. 60.00
2. [illegible]	,,	,, 10.00
3. గాంధీ బజారులో	,,	,, 10.00
4. [illegible] మార్కెట్టులో	,,	,, 60.00
5. పండి [illegible] మార్కెట్టులో	,,	,, 10.00
6. గొడ్డు [illegible] మార్కెట్టులో	,,	,, 10.00
7. [illegible]	,,	,, 10.00
8. [illegible]	,,	,, 10.00
9. [illegible]	,,	,, 10.00
10. 1967.68 [illegible] కు నైట్ వాచ్‌మెన్ ఎద్దు [illegible] వసూలు చేయుట		,, 25.00

(సం) పి. వెంకటేశ్వర్లు,
ఎగిక్యూటివు ఆఫీసరు.

ది 20.2.68